

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
శుక్రవారం | నవంబర్ 17 2023 | www.navatelangana.com

-ఎన్నికల వేళ రాజకీయ మార్పులు
- బలమైన నేతలపై బీఆర్ఎస్, కాంగ్రెస్ నజర్ - రెబల్ అభ్యర్థులపై ప్రత్యర్థి పార్టీ అభ్యర్థుల చూపు - కేటీఆర్ సమక్షంలో చేరిన దండెం రాంరెడ్డి

సిద్దెంకి అటు.. దండెం ఇటు

ఇబ్రహీంపట్నం
నియోజవకర్గంపై రాష్ట్ర నేతల చూపు



ఇబ్రహీంపట్నంలో 2018 ఎన్నికల సీను రిపీట్ అవుతుందా? ఒక పార్టీలో నుంచి మరో పార్టీలోకి బలమైన నేతల చేరికలు ఉధృతమవుతున్నాయా? ఎన్నికల ఫలితాలు ఎలా ఉండబోతున్నాయి. మరో సారి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి విజయం సాధించి హ్యాట్రిక్ కొడతారా? మల్‌రెడ్డి రంగారెడ్డి ఈ సారైనా బోణి కొట్టేనా? ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఇదే చర్చలు కొనసాగుతున్నాయి. నిన్నటి వరకు ఒక పార్టీలో ఉన్న నాయకులు తెల్లారేసరికి మరో పార్టీలోకి జంప్ అవుతున్నారు. దాంతో ఏం జరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితి. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది పార్టీ ఫిరాయింపులు సర్వ సాధారణమయ్యాయి. ఈ ఫిరాయింపులు ఎవరికి లాభం చేస్తాయి.. ఎవరి ఓటమికి కారణమౌతాయో వేచి చూడాలి.

నవతెలంగాణ-
రంగారెడ్డి ప్రతినిధి

8లో...

ప్రజా సమస్యలు పరిష్కారానికి సీపీఐ(ఎం)ను గెలిపించండి

- పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ
- ప్రజల ఆశీర్వాదంతో అసెంబ్లీలో అడుగుపెడుతా
- ఇబ్రహీంపట్నం అభ్యర్థి పగడాల యాదయ్య
- జోరుగా కొనసాగుతున్న ప్రచారం



నవతెలంగాణ-తుర్కయంజాల్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సీపీఐ(ఎం) పార్టీ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై అమూల్యమైన ఓట్లు వేసి పగడాల యాదయ్యని గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని మన్నెగూడ, ఎన్ఎస్ఆర్‌నగర్ కాలనీ, తుర్కయంజాల్, చౌరస్తా కమ్మగూడ, తొర్రూర్, రాజీవ్ గృహకల్ప మునగనూరు, కోహెడ గ్రామాల్లోని వివిధ కాలనీలలో పార్టీ శ్రేణులతో ప్రజలను ప్రత్యక్షంగా కలిసి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

అనంతరం తుర్కయంజాల్ చౌరస్తాలో పార్టీ తుర్కయంజాల్ మున్సిపల్ కన్వీన ర్ డి.కిషన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ముఖ్యఅతిథిగా జాన్‌వెస్లీ పా ల్గొని మాట్లాడారు.. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల గొంతుకలను, కమ్యూని స్టులను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని అన్నారు. ప్రజల అభివృద్ధి కేవలం కమ్యూనిస్టులతోనే సాధ్యమవుతుందని అన్నారు. గతంలో ఇబ్రహీం పట్నంలో సీపీఐ (ఎం) ఎమ్మెల్యే లు ఉన్నప్పుడే మెజార్టీ ప్రజలకు భూమి, భుక్తి, విముక్తి లభించిందని అన్నారు. రాజకీ యాలంటే ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయడం గాని రాజకీయాలను కలుషితం చేసి ఎమ్మెల్యే పదవులను ఉపయోగించుకొని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ వ్యాపారమ యంగా మారుస్తున్నారని అన్నారు. ప్రజలకు నిజమైన సేవకులు కమ్యూనిస్టులు మాత్రమేనని, కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తేనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.

మిగతా 2లో...

బీఆర్ఎస్‌ను గెలిపిద్దాం అభివృద్ధికి సహకరిద్దాం

- మంత్రి కేటీఆర్
- మర్పల్లిలో జన ప్రభంజనం
- కేటీఆర్ రోడ్ షో సూపర్ హిట్



నవతెలంగాణ-మర్పల్లి

వికారాబాద్ ఎమ్మెల్యేగా మెతుకు ఆనంద్‌ను గెలిపిద్దాం-అభివృద్ధికి సహకరిద్దాం అని మంత్రి కేటీఆర్ అన్నారు. గురువారం చేవెళ్ల, వికారాబాద్ నియోజకవర్గాల్లో మంత్రి పర్యటించారు. మొయినా బాద్, వికారాబాద్ పట్టణం, మర్పల్లిలో మంత్రి కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. మర్పల్లి మండల కేంద్రంలో రోడ్ షోకు జన ప్రభంజనం వెలివిరిసింది. మర్పల్లి, బంట్వారం, మోమిన్‌పేట్ మండలాల నుంచి తండోపతండాలుగా జనం తరలివచ్చా రు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి మరింత అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వాలన్నారు. 65 సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేని అభివృద్ధిని తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ చేసిందన్నారు. రైతుల కోసం 24 గంటల విద్యుత్ ప్రభుత్వం ఇస్తున్న ప్రతిపక్ష కాంగ్రెస్ ఇవ్వడం లేదని ఆరోపిస్తుందని, అనుమానం ఉన్న కాంగ్రెస్ నాయకులు మర్పల్లి, బంట్వారం, మండలాలకు వచ్చి విద్యుత్ తీగలను పట్టుకొని నిరూ పించాలన్నారు. భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ హయంలోనే పల్లెలు అభివృద్ధి చెందాయని అన్నారు. కొత్త ప్రభుత్వంలో మర్పల్లి, మోమిన్‌పేట్ మండలాలకు ఆస్పత్రి,

మిగతా 2లో...

కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం గ్యారెంటీ

- పనిచేసే ప్రభుత్వానికి ఎన్నిసార్లైనా అధికారం కట్టబెట్టొచ్చు వార్త మెయిన్ పేజీలో...
- అధికారంలోకి రాగానే 4 కొత్త పథకాలు
- మంత్రి కేటీఆర్
- మొయినాబాద్, వికారాబాద్, మర్పల్లిలో రోడ్ షో

పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా గురువారం పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజెషన్ ప్రక్రియను శుక్రవారం పూర్తి చేశారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు చంద్రకాంత్ కృష్ణారావు డాంగే, నినమ, రామ్‌కుమార్, శిల్పగుప్తా , జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ భారతి హెూలీకేరీ సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ సమక్షంలో పూర్తి చేశారు. జిల్లా ఎన్నికల అధికారి,

మిగతా 2లో...

నీళ్ల దూప తీర్చిన అపరభగీరథుడు సీఎం కేసీఆర్

- దళిత బంధు ప్రపంచంలో ఎక్కడ లేదు
- ఇష్టం లేక వచ్చిన అభ్యర్థిని ఓటమి పాలు చేయండి
- మహేశ్వరం ప్రజలకు మంత్రి సబిత ఇంద్రారెడ్డి పిలుపు 2లో...



పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ భారతి హెూలీకేరీ నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజెషన్ ప్రక్రియ నిర్వహించారు. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను, ఓపీఓలను ర్యాండమైజెషన్ ద్వారా కేటాయించారు.

వీరికి ఇప్పటికే పలు విడతలుగా ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్‌తో పోలింగ్ నిర్వహణపై శిక్షణా తరగతులు నిర్వహించినట్టు కలెక్టర్ పరిశీలకుల దృష్టికి తెచ్చారు. జిల్లాలోని ఎనిమిది సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 3369 పోలింగ్ కేంద్రాలు ఉండగా, పోలింగ్ విధుల కోసం సిబ్బందిని నియమించినట్టు తెలిపారు. 20 శాతం రిజర్వు సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు కేటాయించబడిన ప్రతి బృందంలో ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు ఇతర పోలింగ్ సిబ్బంది ఉంటారని అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ప్రతి నియోజకవర్గం పరిధిలో పోలింగ్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఐదు పోలింగ్ కేంద్రాల చొప్పున మహిళా బందాలను, ఒక దివ్యాంగుల బృందం, ఒక యువతతో కూడిన పోలింగ్ బృందాలను ఎంపిక చేశామని వివరించారు. ఈ సందర్భంగా మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజెషన్ ప్రక్రియను కూడా పూర్తి చేశారు. పరిశ్రమల శాఖ అధికారి మ్యాన్ పవర్ నోడల్ అధికారి రాజేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపిద్దాం అభివృద్ధికి సహకరిద్దాం



(మొదటి పేజీ తరువాయి)

పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామ న్నారు. మైనార్టీల కోసం ప్రభుత్వం మునుపెన్నడూ లేని విధంగా ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తుందని, ఇక ముందు కూడా అందిస్తాం అన్నారు. ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ మాట్లాడుతూ రెండోసారి అవకాశం ఇస్తే వికారాబాద్ నియోజకవర్గం తోపాటు మర్పల్లి, మోమిన్‌పేట మండలాల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ప్రజలు పనిచేసే నాయకులను గుర్తించాలని, బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యేగా ఆనంద్‌ను గెలిపించాలని ఎంపీ కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, సీనియర్ నాయకులు ప్రభాకర్ గుప్త, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ మధుకర్, బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు పాల్గొన్నారు.





ప్రజా సమస్యలు పరిష్కారానికి సీపీఐ(ఎం)ను గెలిపించండి

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య మాట్లాడుతూ తనను గతంలో మంచాల మండలంలోని ప్రజలు ఎంపీపీగా, జడ్పీటీసీ, సింగిల్ విండో చైర్మన్‌గా గెలిపించాలని తెలిపారు. 30 ఏండ్ల నుంచి ప్రజాసేవకే అంకితమైన తను నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తున్నానని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలో ప్రతి పేదోడి సమస్య మీద కమ్యూనిస్టుల పోరాటం ఉందన్నారు. అలాంటి పోరాటాలను ముందుకు తీసుకునిపోయి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని అన్నా రు. కాబట్టి ప్రజలంతా డబ్బులు, మద్యం ప్రభావానికి లోను కాకుండా నిజాయితీగా ఓటు హక్కును ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రజలకు సేవ చేసే కమ్యూనిస్టులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ప్రజల ఆశీర్వాదంతో అసెంబ్లీలో అడుగుపెడతానని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సత్యం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.సామెల్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎంజె ప్రకాష్ కారత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.శంకర్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుమలత, పార్టీ నాయకులు మండల సత్యనారాయణ, కే అరుణ్ కుమార్, జే.ఆశీర్వాదం, కొండగారి శంకర్, ఎన్.యాదగిరి, బి.శంకర్, ఐ.కృష్ణ, ఏర్పుల శేఖర్, ఆలేటి ఎల్లయ్య, ఎస్.యాదగిరిచారి, యం.యాదయ్య ప్రజానాట్య మండలి నాయకులు జీ.గణేష్, కే.శారదమహేందర్, వరలక్ష్మి, రత్నమ్మ, పి.శ్రీను కే.సత్యం, పి.మధు జాఫర్ భాయ్, మస్తాన్ బీ, ఎస్ఎఫ్ఐ నాయకులు స్టాలిన్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలన సీపీఐ(ఎం)తోనే సాధ్యం

- ఇబ్రహీంపట్నం అభ్యర్థి పగడాల యాదయ్య



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

అవినీతి రహిత పాలన సీపీఐ(ఎం)తోనే సాధ్యమని ఆ పార్టీ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య అన్నారు, అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని తుర్కయంజాల్, పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ, కుంట్లూర్, తట్టి అన్నారం, అబ్దుల్లాపూర్ మెట్ మండలం కుత్బుల్లాపూర్, గౌరెల్లి, తారమతిపేట, బలిజగూడ, కవాడిపల్లి, అబ్దుల్లాపూర్‌తో పాటు వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ నేటి రాజకీయాలు నీతి లేకుండా డబ్బుల చుట్టూ తిరుగుతున్నాయని అన్నారు. డబ్బులే రాజకీయాలను శాసిస్తు న్నాయని విమర్శించారు. భూర్జువా పార్టీల పాలకులు డబ్బుతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించా రు. సీపీఐ(ఎం) పార్టీ అనునిత్యం బడుగు, బలహీనవర్గాల ప్రయోజనాల కోసం, వారి కష్టాలను తమ భుజాన వేసుకొని పోరాటాలు నిర్వహిస్తోందని తెలిపారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పైన విరామం లేని పోరాటం నిర్వహిస్తూ, భూ పోరాటం ద్వారా ఇళ్ల స్థలాల విషయంలో భూముల విషయంలో నిర్వి రామంగా ఉద్యమిస్తోందని తెలిపారు. ప్రజలే ఊపిరిగా పోరాడుతున్న తనను గెలిపించేందుకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు నర్సిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అరుణ్‌కుమార్, మండల కమిటీ సభ్యులు శివకుమార్, వీరన్న, వెంకన్న, కనకయ్య, ప్రభాకర్, భిక్షపతి రామారావు, ప్రజానాట్య మండలి కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

నీళ్ల దూప తీర్చిన అపరభగీరథుడు సీఎం కేసీఆర్



నవతెలంగాణ-మహేశ్వరం

రాష్ట్రంలో తాగునీటి దూప తీర్చిన అపరభగీరథుడు సీఎం కేసీఆర్ అని, దళితబంధు ప్రపంచంలో ఎక్కడ లేదని, ఒక్క తెలంగాణలోనే అమలౌతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం మండలంలోని నాగారం, నందుపల్లి, తీగలకుంట, ఏనుగుచెరువుతండా. పడమటి తండా, ఏనేమీది తండా, నాగిరెడ్డిపల్లి, హబీబుల్లాగూడ, గొల్లూరు, అమీర్పేట్, తూప్రబుద్ధు, పెద్దమ్మతండ, నల్లచెరువు తండ, మాణిక్యమ్మగూడ గ్రామాల్లో జడ్పీ చైర్‌పర్సన్ అనితాహరినాథ్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మొదట నాగారం గ్రామంలో అమరుడు సిరిపురం యాదయ్య సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రికి బతుకమ్మలు, మంగళహారతులు, భారీ గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గానికి ఇష్టం లేక వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థిని బీఆర్ఎస్ బలగం నామరూపాలు లేకుండా చేయాలని అన్నారు. మహేశ్వరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్థులకు, రియల్ సేవకురాలికి జరుగుతున్న ఎన్నికల యుద్ధంలో ప్రజలే న్యాయనిర్ణేతలని ఆమె తెలిపారు. ఎల్లపుడు ప్రజాసేవ చేస్తున్న నియోజక వర్గం ఆడబిడ్డగా నన్ను దీవించి మహేశ్వరం ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె కోరారు. నియోజవర్గాన్ని ఇప్పటికే అన్నిరంగాలలో అభివృద్ధి చేశానని ఇంకా ఎంతో చేయాల్సి ఉందని అన్నారు. తెలంగాణకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఇప్పటి వరకు ఏం చేశారని ప్రజలు నిలదీయాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. తిరిగి అధికారంలోకి రాగానే అసైన్డ్ భూమి, లావణ్యపట్టాలు ఉన్న వారికి వారందరికి పట్టాలను అందజేయనున్నామని ఆమె తెలిపారు. తనను మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మంచె పాండుయాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు చిలక మర్రి నర్సింహ, జిల్లా రైతు సమన్వయ సమితి నాయకుడు కూన యాదయ్య, బీసీ సెల్ నియోజక వర్గం అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంగోతు రాజునాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరిగౌడ్, ఎస్సీ, బీసీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు బుసగల్ల జంగయ్య, రాఘవేందర్ గౌడ్, అంగోతు గోపాల్నాయక్, సర్పంచ్లు బండారి లావణ్య లింగం, మంద కవిత కుమార్, ఎంపీటీసీలు కుమరి రాయప్ప, రమేశ్, నియోజక వర్గం ఉపాధ్యక్షుడు హనుమగల్ల చంద్రయ్య, కార్యదర్శి గుండెమోని అంజయ్య ముదిరాజ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



మరోసారి గాంధీని దీవిస్తే మరింత అభివృద్ధి



- గాంధీ సతీమణి అరెకపూడి శ్యామలాదేవి

నవతెలంగాణ-మియాపూర్

శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా అరెకపూడి గాంధీని మరోసారి దీవిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తారని గాంధీ సతీమణి శ్యామలాదేవి అన్నారు. గురువారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీకి ప్రజలు ఎక్కడికి వెళ్లినా అడుగడునా భారీ మద్దతు ప్రకటిస్తున్నారని అన్నారు. శేరిలింగంపల్లిలో చేసిన అభివృద్ధిని చూసి గాంధీని మరోసారి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను వివరించి గాంధికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామ రక్ష అన్నారు.

ప్రతీ ఇంటికి ఓటు స్లిప్పులు అందజేయాలి

- కలెక్టర్ నారాయణరెడ్డి



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

బీఎల్‌ఓల ద్వారా ప్రతి ఇంటికీ ఓటర్ స్లిప్పులను అందజేయనున్నట్టు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి, పోలింగ్ ప్రక్రియ, ఓటర్ స్లిప్పుల పంపిణీ, పోస్టల్ బ్యాలెట్, ఎన్నికల బరిలో ఉన్న రాజకీయ పార్టీలు, అభ్యర్థుల వెచ్చిస్తున్న ఖర్చులు తదితర అంశాలపై గురువారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని 4 నియోజక వర్గాల ఓటర్ జాబితాలను సంబంధిత రిటర్నింగ్ అధికారులకు పంపించినట్టు తెలిపారు. 9,60, 376 మంది కి సంబంధించిన ఓటర్ స్లిప్పులను సిద్ధం చేసి బూత్ స్థాయి అధికారుల ద్వారా ఓటర్ స్లిప్పుల పంపిణీ చేసినట్టు తెలిపారు. ఓటర్ స్లిప్పుల్లో ఓటర్ వివరాలతో పాటు పోలింగ్ కేంద్రం లోకేషన్, ఓటు వేసే విధానంపై సమాచారం పొందుపరిచినట్టు వివరించారు. ఓటర్ స్లిప్ తో పాటు ఓటర్ గైడ్, సి-విజిల్ కరపత్రాన్ని కూడా ప్రతి ఇంటికి అందజేస్తున్నామన్నారు. డబ్బు, మద్యం పంపిణీ లేదా కోడు ఉల్లంఘనకు పాల్పడుతున్నట్లయితే ఫోటో తీసి సి-విజిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఓటరూ పోలింగ్ కేంద్రానికి వెళ్లే క్రమంలో ఓటర్ స్లిప్ తో పాటు ప్రభుత్వంచే జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డును తీసుకొని వెళ్లే విధంగా సూచించాలని కలెక్టర్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి బ్యాలెట్ పత్రాలను అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అభ్యర్థులు తాము చేస్తున్న ఖర్చులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా పత్రికల్లో మూడుసార్లు తమపై నమోదైన కేసుల వివరాలను పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయాలని సూచించారు. 150 మంది వృద్ధులు ఇంటి నుంచే ఓటు వేసేందుకు పేరు నమోదు చేసుకున్నట్టు తెలిపారు. 150 మంది ఉద్యోగులు సైతం పోస్టల్ బ్యాలెట్ నిమిత్తం నమోదు చేసుకున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో వికారాబాద్, కొడంగల్, పరిగి నియోజకవర్గంలో రిటర్నింగ్ అధికారు లు రాహుల్‌శర్మ, లింగ్యానాయక్, విజయకుమారి, వివిధ విభాగాల నోడల్ అధికారులు కృష్ణన్, మల్లేశం, సుధారాణి, దీపారెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ చంద్ర, జడ్పీ డిప్యూటీ సీఈవో సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా రైతులను ఇబ్బంది పెట్టే పని చేయబోం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- జోరుగా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం
- ఫార్మా పేరుతో డబుల్ లబ్ది పొందిన వారే లొల్లి పెడుతున్న వైనం..
- కుర్మిద్దలో తమకు భరోసానివ్వాలని ఎమ్మెల్యేను కోరిన ఫార్మా బాధిత రైతులు



నవతెలంగాణ-యాచారం

ఫార్మా బాధిత రైతులకు నష్టం కలిగించే పని తాను చేయబోనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద, తాడిపర్తి, నానక్ నగర్, మేడిపల్లి, మల్కీ జ్‌గూడ, తక్కళ్లపల్లి తండా, తక్కళ్లపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. బీఆర్ఎస్ శ్రేణులు డప్పు, బ్యాండ్ మేళాలతో ప్రచార రథానికి ఘన స్వాగతం పలికారు. మొదటగా కుర్మిద్దలో ఫార్మా బాధిత రైతులు ఎమ్మెల్యే భరోసా కల్పించే విధంగా స్పష్టమైన హామీలివ్వాలని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఎట్టి పరిస్థితిలో పట్టా భూముల జోలికి ప్రభుత్వం పోదని, ఇంతకుముందు ఇచ్చిన భూములను మాత్రమే తీసుకుంటుందని రైతు లకు హామీని చ్చారు. ఫార్మా పేరు తో దళారులే రైతులను మోసం చేసి లబ్ధిపొందారని అన్నారు. అమా వాస్యకు, పున్నా నికి వచ్చి పోయే వారి మాటలు నమ్మి ఫార్మర్ రైతులు మోసపోవద్దని సూచించారు. అన్ని రకాలుగా రైతు లకు తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రతీ కుటుంబం లబ్ది పొందిందని వివరించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి పథంలో నడిచాయని గుర్తు చేశారు. ఫార్మా కంపెనీలతో ఈ ప్రాంతంలో ఉన్న యువతి, యువ కులకు పెద్ద మొత్తంలో ఉపాధి అవకాశాలు లభి స్తాయని తెలిపారు. రాబోయే కాలంలో ఫార్మాకు ఆనుకొని ఉన్న గ్రామాలు పట్టణాలుగా మారుతా యని చెప్పారు. ఓటర్లంతా ఒకసారి గమనించి మరోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మండలాధ్యక్షులు కర్నాటి రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్ఛభాష, జడ్పీటీసీ చిన్నోళ్ళ జంగమ్మ, సర్పంచులు చిగురంత శ్రీనివాసరెడ్డి, ఎండి హబీబుద్దిన్, కంబాళ్ళపల్లి సంతోష, జగదీష్ నాయక్, ఎంపీటీసీలు బందే రవికిరణ్‌రెడ్డి, మోరుగు శివలీల, సుమలతమ్మ, డేరంగుల శారద, డైరెక్టర్లు మక్కపల్లి స్వరూప, మద్దెల శశికళ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆడాల గణేష్, తలారి మల్లేష్, శంకర్ నాయక్, బీఆర్ ఎస్ నాయకులు మాజీ జడ్పీటీసీ రామచంద్రయ్య, మాజీ సర్పంచ్ రాజునాయక్, చిక్కుడు గుండాలు, ఓ యాదయ్యగౌడ్, సంగెం రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేద ప్రజలకు న్యాయం

- ఎమ్మెల్యేగా కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి
- జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి
- ముమ్మరంగా కాంగ్రెస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-కందుకూరు

కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. గురువారం కందుకూరు మండలం లోని వేమూరు, అగర్ మియాగూడ, రాచులూరు గ్రామాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ మండలాధ్యక్షులు సభావాత్ కృష్ణానాయక్ ఆధ్వ ర్యంలో ఇంటింటికీ తిరిగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలు మరిచిపోయి, కార్పొరేట్ వారికి పెద్దపీట వేసిందని విమ ర్శించారు. రాష్ట్రంలోని ప్రజలందరూ కాంగ్రెస్ వైపే ఉన్నారని తెలిపారు. తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.



గ్రామాల్లోని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని వివరించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమై నట్టే అని ధీమా వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యేగా పట్నం నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం

- కొండారెడ్డిపల్లి ప్రజలందరూ పట్నం నరేందర్ రెడ్డికి మద్దతు
- ఇంటింటి ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పట్నం నరేందర్‌రెడ్డి గెలుపొందడం ఖాయమని తెలంగాణ రాష్ట్ర మాజీ స్పోర్ట్స్ చైర్మెన్ అల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. కొడంగల్ మున్సిపల్‌లోని కొండారెడ్డిపల్లిలో కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవంత్‌రెడ్డి తాను నివాసముండే ఇంటికి ఆనుకుని ఉండే కొండారెడ్డిపల్లిని పదేండ్లు ఎమ్మెల్యేగా పని చేసి అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదన్నారు. ఎమ్మెల్యే పట్టణం నరేందర్ రెడ్డి గెలుపొందిన తర్వాత కొండారెడ్డిపల్లికి బీటీ రోడ్డు వేయించారని, గల్లిగల్లికి సీసీరోడ్లు నిర్మించినట్టు వివరించారు. కొండారెడ్డిపల్లి ప్రజలందరూ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి మద్దతు ఇస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి మరోమారు ఎమ్మెల్యేగా పట్నం నరేందర్ రెడ్డిని గెలిపించి, కొడంగల్‌కు మంత్రి పదవి తెచ్చుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్ బాబు, నవాజ్,చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
శుక్రవారం | నవంబర్ 17 2023 | www.navatelangana.com

షార్ట్‌సర్క్యూట్‌తో ఇస్త్రీ డబ్బాలోని పర్నిచర్ ధ్వంసం

- సొంత ఖర్చులతో ఫర్నిచర్ ఇప్పిస్తా : ఎంపీటీసీ కమ్మరి సత్యనారాయణ చారి



నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల మండలం పామెన గ్రామానికి చెందిన రజక సోదరుడు చాకలి శంకరయ్య ఇస్త్రీ డబ్బా షార్ట్ సర్క్యూట్‌తో ఫర్నిచర్ పూర్తిగా ధ్వసమైంది. అతని కుటుంబం జీవనాధారమైన ఇస్త్రీ డబ్బా కాలిపోవడంతో విషయం తెలుసుకున్న అల్లవాడ ఎంపీటీసీ సభ్యులు కమ్మరి సత్యనారాయణ చారి బాధితుడు శంకరయ్యను పరామర్శించారు. తన సొంత ఖర్చులతో ఫర్నిచర్ ఇప్పిస్తానని, అధైర్యపడవద్దనీ భరోసా కల్పించారు.

సీపీఐ(ఎం) నుంచి గంధం శ్రీను బహిష్కరణ

- పార్టీకి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని ఆరోపణ

నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని చిన్న తుండ్లలో సీపీఐ(ఎం) నుంచి గంధం శ్రీనును బహిష్కరిస్తున్నట్టు సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఎంజే వినోద్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో శ్రీను అనే వ్యక్తి పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. గత కొంత కాలంగా పార్టీ దూరంగా ఉంటున్నాడని తెలిపారు. ఆయనకు గత్యంతరం లేకనే బీఆర్ఎస్‌లో చేరారని విమర్శించారు. గతంలో అతని కుటుంబానికి పార్టీ ఎన్నో పనులు చేసిపెట్టిందని పేర్కొన్నారు. ఎవరైనా సీపీఐ(ఎం) పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే సహించబోమని హెచ్చరించారు.

దోచుకుంటున్న బీఆర్ఎస్‌ను తరిమేద్దాం

- చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజరెడ్డి, పీఎసీఎస్ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి



నవతెలంగాణ-చేవెళ్ల

తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకు తింటున్న బీఆర్ఎస్‌ను తరిమేద్దాం అని చేవెళ్ల గ్రామ సర్పంచ్ బండారు శైలజ రెడ్డి, పీఎసీఎస్ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని చేవెళ్ల మండల పరిధిలోని దుద్దాగు, తలారం, మడికట్టు, తంగడపల్లి, పామెన తదితర గ్రామాల్లోని పలు కాలనీలలో తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి పామేన భీంభరత్‌ను గెలిపించాలని ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలని కోరారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్తా కష్టపడి పనిచేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ కన్వీనర్ కె. రామస్వామి, ఎం. ప్రభులింగం, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మాజీ సర్పంచ్‌లు దవల్‌గారి గోపాల్‌రెడ్డి, పడాల ప్రభాకర్, నర్సింలు, మాజీ ఎంపీటీసీ నరసింహరెడ్డి, పెంటయ్య గౌడ్, చేవెళ్ల ఉప సర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, డీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, ఓబీసీఎల్ ప్రెసిడెంట్ సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, మహిళా మండల ప్రధాన కార్యదర్శి సరిత, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, పీఎసీఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, నాయకులు దుర్గప్రసాద్, ప్రభాకర్, పాండు, గోపాల్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేగా పగడాల యాదయ్యను గెలిపించాలి

- ఇబ్రహీంపట్నంలో ఎర్రజెండా ఎగరేసేందుకు కార్యకర్తలు కంకణాబద్ధులై కదలాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బి. భూపాల్
- జోరుగా సీపీఐ(ఎం) నాయకుల ప్రచారం

నవతెలంగాణ-యాచారం

ఎమ్మెల్యేగా అభ్యర్థి పగడాల యాదయ్య గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బి.భూపాల్ కోరారు. గురువారం యాచారం మండల పరిధిలోని కొత్తపెల్లి, మంతన్‌గౌరెల్లి, మేడిపల్లి, తమ్మలోనిగూడ, నల్లవెల్లి, మాల్, ధర్మన్నగూడ, కుర్మిద్ధ, నానక్ నగర్, చిన్న తుండ్ల, చింతపట్ల గ్రామాల్లో సీపీఐ(ఎం) నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి, సీపీఐ(ఎం)ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యను అసెంబ్లీకి పంపాలని కోరారు. ఎర్రజెండాకు పూర్వ వైభవం తీసుకురావాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన ఎర్రజెండా ఎల్లప్పుడు అండగా ఉంటూ, వారి తరుపున ప్రభుత్వాలతో ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం



కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తుందని విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతులు చట్టసభల్లో లేకపోవడంతో ప్రభుత్వాలు విర్రవీగుతున్నాయని దుయ్యబట్టారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యకు ప్రజలంతా ఓట్లేసి, అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇబ్రహీంపట్నంలో ఎర్రజెండా ఎగిరేసేందుకు కార్యకర్తలు కంకణ బద్దులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, మండల కమిటీ సభ్యులు డి. అంజయ్య, కావలి జగన్, చందునాయక్, ఆలంపల్లి జంగయ్య, ఎంజె వినోద్ కుమార్, ఉడుతల జంగయ్య, శ్రీమన్నారాయణ, ధర్మన్న గూడ సర్పంచ్ మండల భాషయ్య, ఉపసర్పంచ్ పాండు, నాయకులు చల్ల నరసింహ, రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.













ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకుల దాడులు



- రాష్ట్ర ఏర్పాటులో కళాకారుల పాత్ర కీలకం
- దాడులు పునరావృతం అయితే చూస్తూ ఊరుకోబోం : బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-కొడంగల్

ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దామోదర్ రెడ్డి, సర్పంచ్ సయ్యద్ అంజాద్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కృష్ణ అన్నారు. గురువారం కొడంగల్‌లోని మంజునాథ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కొడంగల్ మండలం చిట్లపల్లి, ఖాజామద్ పల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచార రథంపై బుధవారం కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం పిరికిపంద చర్య అని అన్నారు. రేవంత్ రెడ్డి ఓటమి భయంతోనే దాడులకు పాల్పడేందుకు కార్యకర్తలను ఉసిగొల్పుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డికి ప్రచార రథాలపై, కళాకారులపై దాడులకు పాల్పడడం కాదు ఎక్కడికి రావాలో చెప్పు బీఆర్ఎస్ కార్యకర్తలం వస్తా మని ఎవరి దమ్ము ఏందో చూయించుకుందామని సవాల్ విసరారు. కొడంగల్ నియోజకవర్గంలో ఏదో ఒక దగ్గర కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడడం చూస్తుంటే భయ భ్రాంతులకు గురిచేసి ఎన్నికలలో గెలవాలని రేవంత్ రెడ్డి, తిరుపతిరెడ్డిలు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ అని, ఇలాంటి దాడులకు భయపడబోమని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కళా కారుల పాత్ర కీలకమని అదే కళాకారులపై రేవంత్ రెడ్డి దాడి చేయించడం చూస్తుంటే తెలంగాణలో కళాకారులపై ఎంత ప్రేమ ఉందో అర్థమవు తుందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్ని కలు జరగాలి ఈ విధంగా దాడులకు పూనుకుంటే ప్రతి దాడులు చేయవలసి వస్తుందని మరోమారు ఇలాంటి దాడులు పునరావృతం అయితే చూస్తూ ఊరుకోబోన్నారు. ఇప్పటికైనా ప్రజాస్వామ్యబద్ధంగా ఎవరికివారు ప్రచారాలు నిర్వహించుకుని ప్రజా తీర్పులు గౌరవించుకుందామనీ, ఎలాంటి గొడవలకు తావివ్వవద్దన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఖాజమ్మద్పల్లి కాశప్ప, చిన్న నందిగామ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

నేడు కందుకూరుకు సబితమ్మ రాక

- ప్రచారంలో ప్రజలందరూ పాల్గొన్ని విజయవంతం చేయాలి : జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

నవతెలంగాణ-కందుకూరు

నేడు కందుకూరు మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితమ్మ పాల్గొననున్నట్టు జడ్పీ టీసీ బొక్క జంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రచార కారక్రమంలో భాగంగా నేడు ఉదయం 7:00 గంటల నుంచి మాదాపూర్, కొలన్‌గూడ, గుమ్మడవెల్లి, ఆకుల మైలారం, మీరాన్ పేట్, బేగరకంచ, అన్నోజిగూడ, కటిక పల్లి, గూడూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వ హిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, డైరెక్టర్లు, కార్యకర్తలు, నాయకులు అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వికారాబాద్
5
శుక్రవారం | నవంబర్ 17 2023 | www.navatelangana.com

విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం

- ప్రధానోపాధ్యాయుడు రాములు



నవతెలంగాణ-కుల్కచర్ల

విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని ప్రధానోపా ధ్యాయుడు రాములు అన్నారు. గురువారం కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి కాకి గోపాల్ 20 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా గోపాల్‌ను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడంతో వారిలో మరింత ప్రతిభ బయటపడుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల పీడీ వెంకటేశ్వర్లు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

భూ బకాసురుల నుంచి నియోజకవర్గానికి విముక్తి చేయాలి





- కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి
- పోల్కంపల్లి, నాగన్‌పల్లి గ్రామాల్లో విస్తృత ప్రచారం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

భూ బకాసురుల నుంచి ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి విముక్తి కల్పించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. తన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలంలోని నాగన్‌పల్లి, పోల్కంపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు న్యాయం జరగాలంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ నియోజకవర్గ అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. పేదలకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. గడిచిన 9 సంవత్సరాల కాలంలో ఒక్క ఇంటిని కూడా మంజూరు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత తమకే దక్కిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఒక్క ఇండ్లు కూడా మంజూరు చేయలేదన్నారు. ఇండ్ల స్థలాల కోసం పేదలు పోరాటాలు నిర్వహిస్తుంటే వారిపై నిర్బంధం ప్రయోగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మళ్లీ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు నూతన పింఛన్లు మంజూరు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే రూ.400 కే గ్యాస్ కలెక్షన్ ఇస్తామన్నారు. ఇల్లు నిర్మించుకునే ప్రతి పేదలకు రూ.5 లక్షలు అందజేస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళకు ప్రతి నెల రూ.2500 చొప్పున ఆర్థిక సహాయం చేస్తామన్నారు. ఈ ప్రచారంలో ఇబ్రహీంపట్నం జడ్పీటీసీ భూపతిగల మహిపాల్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, గ్రామ అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

‘6 గ్యారెంటీలను అమలు చేస్తాం’



నవతెలంగాణ-ధారూరు

కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్నారు. గురువారం నాయకులు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్‌ను గెలిపిస్తే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

పేదింటి ఆడపిల్ల పెండ్లికి జడ్పీటీసీ ఆర్థికసాయం



నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని మర్రిపల్లి గ్రామానికి చెందిన పేదింటి ఆడపిల్ల అనూష పెండ్లికి జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ ఆర్థికసాయం అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. చిన్న తనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన బొడ్డుపల్లి అనూషకు ఆమె నాయనమ్మ అన్ని తానై తనకు ఉన్నదాంట్లో అనూష వివాహం చేయడానికి నిశ్చయించుకుంది. విషయం తెలుసుకున్న జడ్పీటీసీ దశరథ్ నాయక్ గురువారం వివాహ ఖర్చుల నిమిత్తం తనవంతు సహాయంగా జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనూషకు రూ.10,116 లు అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, రైతు సమన్వయ జిల్లా కమిటీ సభ్యులు బాచిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు జోగు వీరయ్య, సర్పంచ్ భాగ్యమ్మ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్‌లో ఘనంగా గ్యార్మీ పండుగ వేడుకలు



- పట్టణంలో గ్యార్మీ జెండాతో భారీ ఊరేగింపు
- పాల్గొన్న మత గురువు హజ్రత్ సయ్యద్ జిలానీ పాషా ఖాద్రి



నవతెలంగాణ-ఆమనగల్

అమనగల్ పట్టణంలో గురువారం గ్యార్మీ పండుగ వేడుకలను ముస్లిం మైనారిటీలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా మౌలాలి పహాడ్ దర్గా సమీపంలోని గౌసే పాక్ ఛిల్లా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ముస్లిం మత గురువు హజ్రత్ సయ్యద్ జిలాని పాషా ఖాద్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణ ముస్లిం మైనారిటీలతో కలిసి గ్యార్మీ షరీఫ్ జెండాతో ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించి గౌసే పాక్ ఛిల్లా వద్ద ప్రత్యేక ప్రార్థనలు, దువా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్ నివాసంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ తోటగిరి యాదవ్, మత గురువులు మౌలానా అబ్దుల్ కరీం, అబ్దుల్ వాహెద్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



అభివృద్ధికి పట్టం కట్టాలి

- కౌన్సిలర్ అగ్గనూరు విశాల విశ్వం

నవతెలంగాణ-షాద్‌నగర్

అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు మరొక్క అవకాశం ఇద్దామని, నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ద్వారానే సాధ్యమని కౌన్సిలర్ అగ్గనూరు విశాల విశ్వం అన్నారు. ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు మద్దతుగా గురువారం మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం కౌన్సిలర్ విశాల విశ్వం మాట్లాడుతూ ఒంటరి మహిళలకు ఆసరాగా నిలుస్తూ, పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహానికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌తో సాయం అందిస్తున్నా ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు రుణాలు మంజూరు చేస్తూ వారి ఆర్థిక సాధికారతకు చేయూతనిస్తున్నదన్నారు. ఇందులో భాగంగానే మ్యానిఫెస్టోలో పేర్కొన్న బీపీఎల్ కుటుంబాలకు సౌభాగ్య లక్ష్మి పథకం వరంగా మారబోతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రేటికల్ మీనా నందీశ్వర్, మాధురి నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

‘సీట్లు అమ్ముకునే కాంగ్రెస్‌ను ఓడించాలి’





నవతెలంగాణ-గండిపేట్

డబ్బులకు సీట్లు అమ్ముకునే కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. గురువారం బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్, మణికొండ మున్సిపాలిటీలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం అభ్యర్థులను చిత్తుగా ఓడించాలన్నారు. ప్రజా సంక్షేమాన్ని పట్టించుకున్ని పార్టీలకు గుణపాఠం చేప్పాలన్నారు. రాజేంద్రనగర్ నియోజక వర్గం 9 ఏండ్ల నుంచి ప్రకాష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. కార్యక్రమంల్లో మేయర్ మహేందర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు గోకరి సురేష్ గౌడ్, శ్రీరాములు, ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, బషీర్‌బాయ్, తులసిరాం, డైరెక్టర్ లక్ష్మీబాయ్, నాగరాజు, సాయిబాబ, ధన్‌రాజు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





కేటీఆర్ రోడ్డు షోకు మండల పరిధిలోని నాగారం నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు.

నవతెలంగాణ-ధారూరు

బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న వలసలు

- బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి



నవతెలంగాణ-కొడంగల్

సీఎం కేసీఆర్ జనరంజక పాలన చూసి బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతూన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. కొడంగల్ మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన బీజేపీకి చెందిన శేఖర్, వెంకటేష్, శ్రీకాంత్, అశోక్, సురేష్, నాగేష్, అరవింద్, రాములు గురువారం బీఆర్ఎస్ నాయకులు మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వమే ఈ రాష్ట్రానికి శరణ్యమన్నారు. బీఆర్ఎస్‌ది నూరుశాతం అభివృద్ధి అజెండా అని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్‌ల నాయకులు అభివృద్ధి, ప్రజాసంక్షేమాన్ని చూసి ఓర్వలేని దుర్బుద్ధి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బీములు, సాయిలు గౌడ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నుంచి చేరికలు

కొడంగల్ మండలం పోచమ్మతండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రేస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలోకి చేరడం చాలా సంతోషకరమన్నారు. భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతుందనీ, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ ఏదో ఒక రూపంలో అందిస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతోందన్నారు. రెండవసారి కారు గుర్తుకు ఓటు వేసి, తనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, సర్పంచ్ సయ్యద్ అంజాద్, బీఆర్ఎస్ నాయకులు చిన్న నందిగామ సాయిలు, కాజమ్మద్పల్లి కాశప్ప, పోచమ్మ తండా ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

హుస్సేన్‌పూర్ గ్రామానికి అందనీ 'భగీరథ' నీరు

- పదిరోజులుగా నీరు రాక గ్రామస్తుల ఇబ్బందులు
- సంబంధిత అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోని వైనం..
- త్వరగా తాగునీరందించేందుకు చర్యలు తీసుకోండి : కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండలాధ్యక్షులు మహబూబ్ హుస్సేన్

నవతెలంగాణ-శంకర్‌పల్లి

హుస్సేన్‌పూర్ గ్రామానికి పదిరోజుల నుంచి మిషన్ భగీరథ నీరు రావడంలేదని కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండలాధ్యక్షులు మహబూబ్ హుస్సేన్ అన్నారు. గురువారం శంకర్‌పల్లిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ గ్రామానికి పది రోజులు తాగునీరు రాకపోవడంతో గ్రామస్తులు అనేక ఇబ్బంది లకు గురువుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్‌కి, కార్యదర్శికి విన్నవిం చు కున్నా పట్టించుకోవడం లేదన్నారు. గ్రామస్తులు తాగు నీటి కోసం పొలాల వద్ద వెళ్లి, నీరు తెచ్చుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా గ్రామ సర్పంచ్, కార్యదర్శి స్పందించ్ హుస్సేన్‌పూర్ గ్రామానికి మిషన్ భగీరథ నీరు వచ్చే విధంగా త్వరగా చర్యలు తీసుకుని గ్రామస్తుల ఇబ్బందులు తొలగించాలని కోరారు.

మంత్రి కేటీఆర్ రోడ్ షోకు తరలిన బీఆర్ఎస్ శంకర్‌పల్లి నాయకులు



నవతెలంగాణ-శంకర్‌పల్లి

హైదరాబాద్ నుంచి వికారాబాద్‌కు వెళ్లుతున్న మంత్రి కేటీఆర్ మొయినాబాద్‌లో రోడ్ షోకు బీఆర్ఎస్ శంకర్‌పల్లి మండల నాయకులు కార్య కర్తలు ఎమ్మెల్యే యాదయ్యకు మద్దతుగా తరలివెళ్లారు. తరలి వెళ్లిన వారిలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మిప్రవీణ్ కుమార్, గోవిందమ్మ గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు శ్వేతాపాండురంగారెడ్డి, చంద్రమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, మండలాధ్యక్షుడు కావలి గోపాల్, మున్సిపల్ అధ్యక్షులు వాసుదేవ్ కన్నా, మహిమూద్ రఘునందన్ రెడ్డి, మరాఠీ నందు, తదితరులున్నారు.

బీజేపీకి బీసీ సెల్ మండలాధ్యక్షులు రాజీనామా

నవతెలంగాణ-పెద్దేముల్



బీజేపీ బీసీ సెల్ పెద్దేముల్ మండలా ధ్యక్షులు మహేష్, బీజేపీ సభ్యత్వానికి రాజీ నామా చేసినట్టు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల పరిధిలోని కందనెల్లి గ్రామానికి చెందిన మహేష్ బీజేపీ బీసీ సెల్ మండల అధ్యక్షులుగా పదవి చేపట్టారు. తాండూర్ నియోజకవర్గంలో బీజేవీ లోని నాయ కులు, కార్యకర్తల జీవితాలతో ఆడుకుంటూ బీజేపీ సిద్ధాంతలకు విరుద్ధంగా ఇతర పార్టీలకు కోవర్టు లుగా పనిచేస్తున్న నాయకుల తీరు నచ్చక, ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. ఏ పార్టీలో చేరే విషయాన్ని తర్వాత వెల్లడిస్తానని కందనెల్లి మహేష్ తెలిపారు.

కేసీఆర్ పాలనలో బీసీలకు అన్యాయం

- యువతకు ఎమ్మెల్యే చేసిందేమిటో చెప్పాలి
- బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ రాచాల యుగంధర్ గౌడ్



నవతెలంగాణ-తాండూరు

సీఎం కేసీఆర్ పాలనలో బీసీలకు అన్యాయం జరుగుతోందని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ రాచాల యుగంధర్‌గౌడ్ అన్నారు. గురువారం తాండూరు పట్టణంలోని ఎస్వీఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మీడియాతో మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో 1200 మంది ఆత్మ బలిదా నాలతో వచ్చిన తెలంగాణలో కేసీఆర్ కుటుంబానికి మాత్రమే న్యాయం జరిగిందన్నారు. పదేండ్ల పాలనలో బర్లు, గొర్లు ఇచ్చామని మభ్య పెట్టడం తప్పా, బీసీలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ఉద్యోగాలు నోటిఫికేషన్లు వేసి, లీకేజీతో నిరుద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని దుయ్య బట్టారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దొందూదొందేనని విమర్శించారు. బీసీ పొలిటికల్ జేఏసీ తరుపున కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని, అర్హులందరూ కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ వైస్ ఎంపీపీ మధులత శ్రీనివాస్ చారి, మున్సిపల్ మాజీ వైస్ చైర్‌పర్సన్ రత్నమాల నర్సింలు, కాంగ్రెస్ మాజీ పట్టణాధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్, కౌన్సిలర్ నీరజా బాల్‌రెడ్డి, నాయకులు సాయిపూర్ బాల్‌రెడ్డి, బంటు మల్లప్ప, హన్మంతు ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ సోఫియా, మహిళా నాయకురాలు సౌజన్య, మాధవి, రాకేష్ పాల్గొన్నారు.

బహుజన బిడ్డను ఆశీర్వదించండి

బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి కుర్వ నర్మద కిష్టప్ప



నవతెలంగాణ-కొడంగల్

ప్రజల కోసం పని చేసే బహుజన బిడ్డను ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి కుర్వ నర్మద కిష్టప్ప అన్నారు. గురువారం కొడంగల్ మండలంలోని టేకుల కోడ్ గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిన బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఉద్యోగ నియామకాలు చేపట్టకుండా ఉచిత పథకాల పేరుతో మభ్యపెడుతున్నారని విమ ర్శించారు. విద్యార్థులు, యువత, మేధావులు,మహిళలు అర్థం చేసుకుని బీఆర్ఎస్‌ను ఓడించాలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే ఎమ్మెల్యే అయితే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలంతా ఏకమై ఏనుగు గుర్తుకు ఓటు వేసి, అధిక మెజార్టీతో గెలిపించాని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం, సచిన్, రాము పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే తాండూరు అభివృద్ధి









- కాంగ్రెస్ హామీలను నమ్మొద్దు
- జోరుగా ఇంటింటా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-తాండూరు

తాండూరు మున్సిపల్ కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం జోరుగా నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని 36 వార్డుల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మున్సిపల్‌లోని అన్ని వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి, కారు గుర్తు ఓటేసి, అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. తాండూరు అభివృద్ధి బీఆర్ఎస్ అభ్యర్థి పైలట్ రోహిత్ రెడ్డి గెలుపుతోనే సాధ్యమవుతోంద న్నారు. తాండూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించి, అసెంబ్లీకి పంపాలని నాయకులు ప్రజలను వేడుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కొత్తూరులో బీఆర్ఎస్ ప్రచారం





- కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవు
- షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

నవతెలంగాణ-కొత్తూరు

కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కష్టాలు తప్పవని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన మండలంలోని పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పెంజర్ల కొడి చర్ల, కొడి చర్ల తండా, ఖాజా గూడ తండా, ఎస్‌బిపల్లి, సిద్ధాపూర్, చింతగట్టు తాండ, పులిచెర్లకుంట తండా, ఏనుగు మడుగు తండాలలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం కొనసాగింది. ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు గ్రామాల్లో అపూర్వ స్పందన లభించింది. మహిళలు యువకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. గ్రామాల్లో మహిళలు ఎమ్మెల్యేకు బొట్టు పెట్టి మంగళారతులతో స్వాగతం చెప్పారు. గ్రామాల్లో ఎమ్మెల్యే ప్రధాన వీధుల గుండా కలియ తిరుగుతూ ప్రజలతో మమేకమై బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు వాటి ఫలాల గురించి వివరించారు. ఎస్బిపల్లిలో ఆ గ్రామానికి చెందిన యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడకముందు ముందు తెలంగాణ ఏర్పాటు అయితే ఆగమయితుందని చెప్పిన నాటి పాలకులు నేడు రాష్ట్ర అభివృద్ధిని చూసి నివ్వెర పోతున్నారని తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరే ఇతర రాష్ట్రాలలో అమలు కావడంలేదని అన్నారు. మరొకసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ విభిన్న రంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు. ఈ నెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో అభివృద్ధికి చిహ్నమైన కారు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మెండే కృష్ణ యాదవ్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నాగర్ కుంట నవీన్ రెడ్డి, మేక గూడ పిఎసిఎస్ చైర్‌పర్సన్ మంజులారెడ్డి, సర్పంచులు సత్తయ్య, కాట్నరాజు, వడ్డే తులసమ్మ బాలయ్య, సంతోష్ నాయక్, అరుణ రమేష్ సీనియర్ నాయకులు బాతుక దేవేందర్ యాదవ్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, పెంట నొల్ల యాదగిరి, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు కడల శ్రీశైలం, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మామిడి దామోదర్ రెడ్డి, గిరిజన నాయకులు నేనావత్ గోపాల్ నాయక్, లింగం నాయక్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మైసగళ్ళ రమేష్, ముకుంద రెడ్డి, బీఆర్ఎస్ మండల కార్యదర్శి బి రాజు, కుమ్మరిగూడెం పాండు, బీఆర్ఎస్ యువ నాయకులు నల్లవోలు నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు వడ్డే మహేష్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన కార్మికులకు ఎర్రజెండా భరోసా

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకురాలు జయలక్ష్మి
- సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

మధ్యాహ్న భోజన కార్మికులకు ఎర్రజెండాతోనే భరోసా ఏర్పడుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకురాలు జయలక్ష్మి అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని పలు గ్రామాల్లో మధ్యాహ్న భోజన కార్మికులను కలిసి సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పి.యాదయ్యకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజన వ్యవస్థ ఏర్పడ్డప్పటి నుంచి వారి పక్షాన కేవలం ఎర్రజెండా మాత్రమే ముందుండి ఉద్యమిస్తుందన్నారు. వారికి వేతనాలు చెల్లించాలని, ప్రతి నెలా బిల్లులు విడుదల చేయాలని అవిశ్రాంతర పోరాటం చేశామన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఆందోళనల సందర్భంగా కమ్యూనిస్టు నాయకులు, కార్మిక సంఘాల నేతలు లాఠీ చార్జీలకు గురయ్యారన్నారు. ఈ తరుణంలో అనేక రాజకీయ పార్టీలు మధ్యాహ్న భోజన కార్మికులకు వెన్నంటి ఉంటామని కల్లబొల్లి మాటలు చెబుతూ వస్తున్నాయన్నారు. వారి మాటలు నమ్మవద్దన్నారు. వారు కేవలం ఎన్నికలప్పుడే మాత్రమే కనిపిస్తారని, డబ్బు, మద్యం ఆశ చూపి ఓట్లను కొనుగోలు చేస్తారన్నారు. కానీ ఈ ఎన్నికల్లో ఎల్లవేళలా మధ్యాహ్న భోజన కార్మికులకు అండగా నిలుస్తూ హక్కుల కోసం పోరాడుతున్న ఎర్రజెండాను ఆదరించాలని కోరారు. చట్టసభల్లో కమ్యూనిస్టు ఎమ్మెల్యేలుంటే బయట జరిగే పోరాటాలకు బలం చేకూరుతుందన్నారు. అందుకోసం ఎన్నికల్లో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి యాదయ్యకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్ హయాంలోనే పేదోడికి సొంత గూడు



- ఆరు గ్యారంటీలకు ఆకర్షితులవుతున్న ప్రజానీకం
- ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్

నవతెలంగాణ-కేశంపేట

తెలంగాణ ప్రాంతం ప్రజలు అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో సబ్బండ వర్గాల కోరిక మేరకు సోనియమ్మ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇస్తే తొలి దశలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని తాగుబోతు రాష్ట్రంగా మార్చిందని షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం కేశంపేట మండలంలోని పలు గ్రామాలలో మండల అధ్యక్షులు గూడ వీరేశం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వీర్లపల్లి శంకర్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డిలు పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని



నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే దుస్థితి నెలకొన్నదని ఆరోపించారు. ఇంటికొక ఉద్యోగం ఇస్తానన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని తుంగలో తొక్కి నిరుద్యోగ యువతను నట్టేట ముంచారని విమర్శించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్‌లు కట్టిస్తామన్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గద్దెనిక్కినంకా డబుల్ బెడ్ రూమ్ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. ఓటు అనే ఆయుధంతో ప్రజలే బీఆర్ఎస్ బుద్ది చెప్పాలన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాదయ్య యాదవ్, శ్రావణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, తుమ్మల గోపాల్ ముదిరాజ్, భాస్కర్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, వెంకటేష్, శ్యాంసుందర్ రెడ్డి, సురేష్ రెడ్డి, యాదగిరి, రమేష్,ఇబ్రహీం,తులసి రామ్ నాయక్, మంజుల రాజశేఖర్,చంద్రమౌళి, పాండు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెద్దపులి కిషన్



నవతెలంగాణ-గండిపేట్

పేదలను మోసం చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే ప్రకాష్‌ను ఓడించాలని నార్సింగి కాంగ్రెస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పెద్దపులి కిషన్ (కృష్ణ) అన్నారు. గురువారం నార్సింగి మున్సిపాలిటీ ఖానాపూర్ గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించాలన్నారు. కాంగ్రెస్ హయంలో పేదలకు ఇందిరమ్మ పేరుతో పట్టాలిస్తే బీఆర్ఎస్ సర్కారు పట్టాలిచ్చిన సర్వే నంబర్ల స్థలాలను అమ్ముకోవడం దారుణమన్నారు. ప్రజలను అభివృద్ధి పేరుతో మోసం చేసిన బీఆర్ఎస్‌కు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మన్నే గండయ్య. నాయకులు నరేందర్, మహేందర్, యాదయ్య, పశుల ఉపేందర్, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



మాట్లాడుతున్న నర్సింహా పాల్గొన్న, పాల్గొన్న ప్రకాష్‌గౌడ్

- రోడ్డు షోలో ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్‌గౌడ్

నవతెలంగాణ-గండిపేట్

కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం, పార్టీ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని రాజేంద్రనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. గురువారం నార్సింగి మున్సిపాలిటీలోని గౌలిదొడ్డి నుంచి ప్రారంభించిన రోడ్డు షోల్లో ప్రజలకు అభివాదం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి తిరిగి తమను ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రోడ్డు షోల్లో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు



రోడ్డు షోల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, నాయకులు

మాట్లాడుతూప్రజా సంక్షేమాన్ని పట్టించుకున్ని కాంగ్రెస్ అభ్యర్ధిని ఓడించాలన్నారు. ప్రజా సంక్షేమానికి పట్టాం కట్టాలన్నారు. కేసీఆర్ ప్రకటించిన హామీలను తప్పని సరిగా అమలు చేస్తామన్నారు. డబుల్ బేడ్రూం, దళిత బంధు, బీసీ



ర్యాలీకి సిద్దమైన ఖానాపూర్ నాయకులు

బంధు వంటి పథకాలను తప్పని సరిగా అమలు చేస్తామన్నారు. గౌలిదొడ్డి, వట్టినాగులపల్లి, ఖానాపూర్, గండిపేట్, కోకాపేట్, మంచిరేవుల గ్రామాల మీదిగా నార్సింగిల్లో ముగిసింది. కార్యక్రమంలో మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, చైర్‌పర్సన్ రేఖాయాదగిరి, వైస్ చైర్మెన్లు వేంకటేష్‌యాదవ్, మేకల ప్రవీన్‌యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, సహకారం సంఘం చైర్మెన్ తొలుకట్ట కృష్ణ, డైరెక్టర్లు వేణుగోపాల్‌రెడ్డి,



ప్రకాష్ గౌడ్ గెలుపు కోసం నాయకుల ప్రచారం

మహేష్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు నాగేష్‌యాదవ్, నాయకులు విష్ణువర్ధన్, పర్వేద రాజు, పొన్న రమేష్, పత్తి రాజు, కౌన్సిలర్లు శివారెడ్డి, పత్తి ప్రవీన్‌కుమార్, పత్తి శ్రీకాంత్‌రావ్, ఉషారాణి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ చంద్రశేఖర్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు పత్తి శోభరాణి, పత్తి రాజు, ప్రియాదర్శినీ, జయమ్మ, నాగరాజు, హరిశంకర్, రామ్, మల్లేష్‌యాదవ్, రామేశ్వరం విశ్వనాథ్, ప్రశాంత్‌యాదవ్, గోపాల గణేష్‌కుమార్, పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు జ్ఞాపికను అందిస్తున్న కౌన్సిలర్ శివారెడ్డి



ప్రచారంలో పాల్గొన్న మహిళా నాయకురాలు



మంచిరేవులలో ప్రకాష్ గౌడ్‌కు హారతి పట్టిన మహిళలు



ఆరు గ్యారంటీలపై ఎవ్వరికీ నమ్మకం లేదు

- ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- బీఆర్ఎస్‌లో చేరిన రాయికల్ సర్పంచ్ కృష్ణయ్య

నవతెలంగాణ-షాద్‌నగర్

ఆరు గ్యారంటీలపై ప్రజలకు ఎవ్వరికీ నమ్మకం లేదని అందుకే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. గురువారం రాయికల్ గ్రామ సర్పంచ్ కృష్ణయ్య కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన సర్పంచ్‌కు ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు మోసపోకూడదని అన్నారు. తొమ్మిది సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి, ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో ఎంతో అభివృద్ధి జరిగిందని తెలిపారు. గ్రామ స్వరాజ్యం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని, మరింత అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బిఆరెస్ సీనియర్ నాయకులు ఎం వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆశన్న గౌడ్, పోలేపల్లి మధుసూదన్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బక్కన్న యాదవ్, గ్రామ అధ్యక్షుడు కమ్మరి శ్రీను, ఏం యాదయ్య, సి వెంకటయ్య, జి వెంకటయ్య, జనార్దన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మా అన్నయ్యను మరోసారి ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి సోదరి అర్చన రెడ్డి

నవతెలంగాణ-కుల్కచర్ల



మా అన్నయ్య మహేష్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి సోదరి అర్చనరెడ్డి అన్నారు. గురువారం కుల్కచర్ల మండలం ముజాహిద్‌పూర్ గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఆమె ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ అభ్యర్థి మహేష్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాలంటే తప్పనిసరిగా బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ విజయలక్ష్మి వెంకటేష్, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు సారా శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పెంటయ్య, అనంతయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి మహేశ్‌రెడ్డి

నవతెలంగాణ-పరిగి



బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని జడ్పీటీసీ హరిప్రియ ప్రవీణ్ రెడ్డి అన్నారు. గురువారం పరిగి మండల పరిధిలోని మల్కాయపేట్, హిర్యానాయక్ తండాలో కొప్పుల మహేష్‌రెడ్డిని గెలిపించాలని జడ్పీటీసీ హరిప్రియ ప్రవీణ్‌రెడ్డి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. సంక్షేమ పథకాలు తీసుకువచ్చి నిరుపేదలకు అండగా నిలిచారని అన్నారు. వ్యవసాయానికి 24 గంటలు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్ దేనని అన్నారు. రైతుబంధు,రైతు బీమా వంటి పథకాలు తీసుకువచ్చి రైతులకు అండగా నిలిచారన్నారు. పాలమూరు ఎత్తిపోతల ద్వారా ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని తెలిపారు. కనుక కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిద్దెంకి అటు..దండెం ఇటు





- ఎన్నికల వేళ రాజకీయ మార్పులు
- బలమైన నేతలపై బీఆర్ఎస్, కాంగ్రెస్ నజర్
- రెబల్ అభ్యర్థులపై ప్రత్యర్థిపార్టీ అభ్యర్థుల చూపు
- కేటీఆర్ సమక్షంలో చేరిన దండెం రాంరెడ్డి
- ఇబ్రహీంపట్నం నియోజవకర్గంపై రాష్ట్ర నేతల చూపు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

2018 ఎన్నికల సీను రిపీట్ అవుతుందా? ఒక పార్టీలో నుంచి మరో పార్టీలోకి బలమైన నేతల చేరికలు ఉధృతమవుతున్నాయా? ఎన్నికల ఫలితాలు ఎలా ఉండబోతున్నాయి. మరో సారి మంచిరెడ్డి కిషన్ రెడ్డి విజయం సాధించి హ్యాట్రిక్ కొడతారా? మల్‌రెడ్డి రంగారెడ్డి ఈ సారైనా బోణి కొట్టేనా? ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఇదే చర్చలు కొనసాగుతున్నాయి. నిన్నటి వరకు ఒక పార్టీలో ఉన్న నాయకులు తెల్లారేసరికి మరో పార్టీలోకి జంపవుతున్నారు. పార్టీ కండువాలు మారుస్తున్నారు. రేపు ఏం జరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితి. కప్పదాట్లు ఆయా పార్టీలను వెంటాడుతుంది. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్దీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పార్టీ ఫిరాయింపులు సర్వసాధారణమయ్యాయి. అధికార పార్టీ పెద్దఅంబర్‌పేట మున్సిపల్ కౌన్సిలర్, పార్టీ అధ్యక్షులు సిద్దెంకి కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. జాతీయ నాయకులు వంశీ చందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇక అప్పటి నుంచి ఆ పార్టీలో ద్వితీయ నాయకులు రెట్టించడం ఉత్సాహంతో బీఆర్ఎస్‌లో పని చేస్తుండగా కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేసి ఉపసంహరించుకున్న దండెం రాంరెడ్డి బీఆర్ఎస్ గూటికి చేరారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ సమక్షంలో పార్టీ జెండాను కప్పుకున్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ టికెట్‌పై ఆశలు పెట్టుకున్నారు. టికెట్ రాకపోగా అధిష్టానం నుంచి సైతం ఎలాంటి పిలుపు రాలేదు. చివరికి కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. అయితే నామినేషన్ ఉపసంహరణ వరకు రెబల్‌గా పోటీ చేయాలనుకున్నప్పటికీ బీఆర్ఎస్ నాయకత్వం ఆయనతో సంప్రదింపులు జరిపి నామినేషన్ ఉపసంహరింపజేశారు. అనంతరం కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేర్చుకున్నారు. దీంతో పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో బలమైన నాయకుడే బీఆర్ఎస్ పార్టీకి లభించినట్లయ్యింది.

2018 లోనూ ఇదే..

2018 ఎన్నికల్లోను ఆ పార్టీ డీసీసీ అధ్యక్షులు క్యామ మల్లేష్ ఇబ్రహీంపట్నం టికెట్ ఆశించారు. పొత్తులో భాగంగా టీడీపీకి ఇబ్రహీంపట్నం సిటీ కేటాయించడం, మల్‌రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా పోటీలో నిలవడం వల్ల క్యామ మల్లేష్ పార్టీని వీడారు. నాడు కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆ ఎన్నికల్లో కిషన్ రెడ్డి విజయంలో కీలక రోల్ పోషించారు. స్వల్ప ఓట్లతోనే కిషన్ రెడ్డి బయటపడ్డ విషయం తెలిసింది. అందుకు ప్రధాన కారణం క్యామ మల్లేష్ పార్టీ మారడమేనన్న చర్చలు నేటికి ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ నుంచి ఇబ్రహీంపట్నం టికెట్ ఆశించి బంగపడిన దండెం రాంరెడ్డి 2023ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. క్యామ మల్లేష్ అత్యంత సన్నిహితుడుగా ఆయనకు మంచి పేరుంది. మరోవైపు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి ప్రధాన అనుచరుడు కావడం ఆ పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని ఆశతో ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసింది దండెం రాంరెడ్డి

20 ఏండ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కష్టపడిన తనకు కాంగ్రెస్ ద్రోహం చేసిందని దండెం రాంరెడ్డి తెలిపారు మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం అలుపెరగకుండా శ్రమించానన్నారు. మునుగోడు, దుబ్బాక, హుజురాబాద్ ఎన్నికల్లోను తనకిచ్చిన బాధ్యతలు సమర్థవంతంగా నెరవేర్చినట్టు తెలిపారు. ఇబ్రహీంపట్నం టికెట్ తనకే వస్తున్నప్పటికీ వెన్నుపోటుదారులు, ప్రజల్లో లేని వ్యక్తికి టికెట్ కేటాయించారని ఆందోళన వెలిబుచ్చారు. అందుకే పార్టీని వీడాల్సి వచ్చిందని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకుపోయేందుకు తనవంతు పాత్ర నిర్వహిస్తానని చెప్పారు. ఇబ్రహీంపట్నంలో మంచిరెడ్డి కిషన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తానని చెప్పారు.

కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి

- బంట్వారంలో కాంగ్రెస్ రోడ్డు షో
- మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్

నవతెలంగాణ-బంట్వారం

బంట్వారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని సల్బత్తపూర్, మద్వాపూర్, నాగవరం, నాగవరం తాండ, రొంపల్లీ, మంగ్రాస్‌పల్లీ, గ్రామాలలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ గురువారం ఎన్నికల సందర్భంగా రోడ్డు షో నిర్వహించారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 ఏండ్ల నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ ను ఇంటికి పంపించాలన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చేందుకు ఈ కొన్ని రోజులు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రభాకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చట్ట సభల్లో ప్రజాపక్షం లేదు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ
- ఎర్రజెండా లేకుంటే ఆ సభలు ప్రజాపక్షం కాదు
- ఉద్యమాల చేసే ప్రజల గొంతుకలను గెలిపించాలి
- అసెంబ్లీలోకి బీజేపీ ప్రతినిధులను రాకుండా అడ్డుకోవాలి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



చట్ట సభల్లో ప్రజల గొంతుకలై ప్రశ్నించే ప్రజాపక్షం లేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. ఆ సభల్లో ఎర్రజెండా లేకుంటే ఆ సభలు ప్రజాపక్షం ఏలా అవుతాయని ప్రశ్నించారు. హక్కుల కోసం ఉద్యమించే ప్రజల గొంతుకలను గెలిపించాలని కోరారు. ఈ తరుణంలో అసెంబ్లీలోకి బీజేపీ ప్రతినిధులను రాకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పి.యాదయ్యను గెలిపించాలని కప్పాడులో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ పాల్గొన్న ఈ సమావేశంలో జాన్ వెస్లీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ప్రజలెదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ(ఎం) రాజీలేని పోరాటం నిర్వహిస్తుందని చెప్పారు. ప్రజల గొంతుకలను అసెంబ్లీకి పంపించాలని కోరారు. ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకుపోయేందుకు కృషి చేస్తారన్నారు. ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలున్నప్పుడే మెజార్టీ ప్రజలకు భూమి, భుక్తి, విముక్తి లభించిందన్నారు. రాజకీయాలంటే ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయడమని, రాజకీయాలను కలుషితం చేయడానికి ఎమ్మెల్యే పదవులను అడ్డం పెట్టుకుంటున్న వారికి తగిన గునపాఠం చెప్పాలన్నారు. ప్రజలకు నిజమైన సేవకులు కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. కప్పాడులో నిర్వహించిన భూపోరాటంలో ఏ పార్టీ పాత్ర ఉందన్నారు. కమ్యూనిస్టులు ఈ ఎన్నికల్లో గెలిస్తే భూపోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. ఉద్యమ చరిత్ర బీజాలు కలిగిన నియోజకర్గంలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరముందన్నారు. ప్రతి పార్టీ సభ్యుడు ముందుండి పని చేయాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి సీహెచ్ జంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఏ నర్సింహ, మండల నాయకులు బుగ్గరాములు, టి. నర్సింహ, గ్రామ కార్యదర్శి విగ్నేష్, శాఖ కార్యదర్శులు ప్రభుదాస్, బిక్షపతి, దాసు, సురేష్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి శ్రీకాంత్, వార్డు సభ్యులు రాజశేఖర్, అరుణ, పారిజాత, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

హంస్టెచ్ కాలేజ్ ఫ్రెషర్స్ పార్టీ

- కొత్త విద్యార్థులను స్వాగతించిన -డే అండ్ నైట్



నవతెలంగాణ-మియాపూర్

హంస్టెచ్ కాలేజ్ ఫ్రెషర్స్ పార్టీతో కొత్త విద్యార్థులను స్వాగతించారు. 'డే అండ్ నైట్' పేరుతో ఆ కాలేజీ విద్యార్థులు కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. కాలేజీ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యలో సృజనాత్మకత ఆవిష్కరణలను పెంపొందించడం లో నిబద్ధతకు ప్రసిద్ధి చెందిన హామ్‌స్‌టెక్ కళాశాల, నూతన విద్యార్థుల స్వాగతం వేడుకను నిర్వహించిందని తెలిపారు. ఈ ఈవెంట్ గ్లామర్, వినోదం, వినోదాల సమ్మే ళనం దాని విజయానికి దోవదపడతాయని తెలిపారు. విద్యార్థులు తమ మిరుమిట్లు గొలిపే దుస్తులతో 'బ్లాక్ అండ్ వైట్' అనే థీమ్‌తో అందరిని ఆకట్టుకున్నారు.



కర్నాటక, తెలంగాణ పోలీసులు సమన్వయంతో పనిచేయాలి

- జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి
- పలు తండాల్లో దాలులు, బెల్లం పాలనం ధ్వంసం



నవతెలంగాణ-తాండూరు రూరల్

రాష్ట్రంలో ఈ నెల 30 జరిగే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కర్నాటక, తెలంగాణ పోలీసులు సమన్వయంతో పనిచేయాలని వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం సరిహద్దు ప్రాంతాలలోని అడికి తండా, మైలరం తండా, ఇస్మాయిల్పూర్ తండాలలో దాడులు చేశారు. ఈ దాడుల్లో 20 నాటు సారా, 50 కిలోల బెల్లంతోపాటు నాటు సారా తయారీకి వాడే 1200 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేశారు. ఐదుగురిపై కసు నమోదు చేశారు. జరుకుల రమేష్, నేనావత్ భీమ్లా, జార్‌పల్లి కమలి భాయ్, జంగి భాయ్‌లపై కేసు నమోదు చేశారు. ఈ సంధ్బంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ చెక్‌పోస్టుల వద్ద గట్టి నిఘా పెట్టి, తనిఖీలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ సీఐ ధన్వంత్ రెడ్డి, తాండూర్ ఎక్సైజ్ సీఐ అనంతయ్య కోటేశ్వరరావు, కర్నాటక చితాపూర్ డీఎస్పీ విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



కనీస మద్దతు ధరకు వరి ధాన్యాన్ని సేకరించాలి

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

ప్రభుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధరకు రైతుల నుండి వరి ధాన్యాన్ని సేకరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశిం చారు. గురువారం కలెక్టర్ తన చాంబర్‌లో వరి పంటకు కనీసం మద్దతు ధరపై రూపొందించిన గోడ ప్రతి, కరపత్రాలను సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం సేకరణకు చర్యలు చేపట్టాలన్నారు. వానాకాలం (ఖరీఫ్) సీజన్ 'ఏ" గ్రేడ్ ధాన్యం క్వింటాల్ కు 2203 రూపాయలు, సాధారణ రకానికి 2183 రూపాయల చొప్పున మద్దతు ధర చెల్లిస్తామన్నారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడి, బాగా ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకువచ్చే విధంగా రైతుల అవగాహన కల్పించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద కూలీలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరం మేరకు గన్ని బ్యాగులు, తూకం యంత్రాలు, తేమశాతం యంత్రాలను, టార్పాలిన్‌లను సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, షామియానాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిబంధనలను పాటిస్తూ ధాన్యం సేకరణ జరగాలని సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ అలువేలు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మతతత్వ పార్టీలకు తెలంగాణలో స్థానం లేదు

- రాజేంద్రనగర్‌లో కాంగ్రెస్, బీజేపీలకు డిపాజిట్లు రావు
- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సామా ఇంద్రపాల్ రెడ్డి



నవతెలంగాణ-రాజేంద్రనగర్

తెలంగాణ రాష్ట్రంలో మతాన్ని అడ్డు పెట్టుకొని రాజకీయం చేసే బీజేపీ, కాంగ్రెస్‌లకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని బీఆర్ఎస్ సీనియర్ నాయకు లు సామా ఇంద్రపాల్ రెడ్డి అన్నారు. గురువారం రాజేంద్రనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని డివిజన్ అధ్యక్షుడు ధర్మారెడ్డి, కార్యదర్శి మహేష్‌తో కలిసి ఉప్పర్‌పల్లిలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చేసిన అభివృద్ధి వివరించి భారీ మెజార్టీతో ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఇంద్రపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాజేంద్రనగర్ నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి జరిగిందన్నారు. నియోజకవర్గం బీఆర్ఎస్‌కి కంచుకోట అని, ఇక్కడ ఇతర పార్టీలకు డిపాజిట్లు కూడా రావని ఆయన అన్నారు. నియోజ కవర్గంలో ప్రకాష్‌గౌడ్ ఏమీ అభివృద్ధి చేయలేదని కాంగ్రెస్, బీజేపీ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని, దమ్ముంటే నియోజకవర్గ అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. కేవలం ఎన్నికల సమయంలో కనిపించే బీజేపీ, కాంగ్రెస్ నాయకులను ప్రజలు నమ్మరని, రేపు జరిగే ఎన్నికల్లో వారికి ఘోర పరాభావం తప్పదని అన్నారు.

అత్తాపూర్ డివిజన్‌లో..

అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు వనం శ్రీరామ్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్టీ పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, రాజేందర్‌నగర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో పార్టీ సీనియర్ నాయకులు మిద్దెల సురేందర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, అమరేందర్, సుభాష్‌రెడ్డి, చిత్తారి, తదితరులు పాల్గొన్నారు.



ప్రేమ పేరుతో వేధించిన వ్యక్తికి 12 నెలల జైలు శిక్ష

నవతెలంగాణ-నవాబుపేట్

ప్రేమ పేరుతో వేధించిన వ్యక్తికి 12 నెలల జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధించినట్టు పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం నవాబుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2018 సంవత్సరంలో నిందితుడు కుంటి రాజు ప్రేమ పేరుతో బాధితురాలిని వేధించాడు. ప్రేమించక పోతే చంపేస్తా అని బెదిరించారు. దాంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. అప్పటి ఎస్‌హెచ్‌ఓ కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం ఛార్జ్‌షీట్‌ను మేజిస్ట్రేట్ ముందు కోర్ట్‌లో సమర్పించారు. వాదోపవాదనలు విన్న వికారాబాద్ జడ్జి శ్రీకాంత్ నిందితుడు కుంటి రాజుకి 12 నెలల జైలు శిక్షతోపాటు రూ. రెండు వేల జరిమానా విధించాడు. ఈ కేసులో పనిచేసిన సిబ్బందిని వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి అభినందించారు.

భారీ మెజార్టీతో గడ్డం ప్రసాద్ కుమార్‌ను గెలిపించుకుందాం

- తెలంగాణ సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కొనింటి సురేష్



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేసేది కాంగ్రెస్ పార్టీనే అని తెలంగాణ సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు, సర్పంచ్ కొనింటి సురేష్ ధీమా వ్యక్తంచేశారు. గురువారం మోమిన్‌పేట మండల కేంద్రంలోని చంద్రశేఖర్ నగర్ కాలనీలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి గడప గడపకూ తిరిగి చేతిగుర్తుకు ఓటువేసి గడ్డం ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొమ్మిదిన్నర ఏండ్ల కేసీఆర్ ప్రభుత్వ హయాంలో దళితులకు ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. పథకాలు దళితులకు ఇస్తున్నట్లు చెప్పినా అవేవి సరైన లబ్దిదారులకు అందలేదని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్‌తోనే ప్రజలకు మేలు జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో రవి, సామేల్, రాజు, అశోక్, రాజు, మోమిన్ పేట కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని పూల్‌సింగ్ తాండకి చెందిన రమేష్ నాయక్ అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 3 వేలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు, ఉప్ప సర్పంచ్ శ్రీను, చంద్రధన మాజీ సర్పంచ్ రాములు, గ్రామ కమిటీ అధ్యక్షుడు. జంగయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు చెన్నయ్య, రైతు సంఘం అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, నాయకులు రాములు, నర్సింహ, గణేష్, శ్రీను, రామయ్య రాజు, అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.





దోమ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గురువారం బొడ్రాయి ప్రతిష్ఠపన, ధ్వజ స్తంభం ఏర్పాటు కార్యక్రమాల్లో జడ్పీటీసీ నాగిరెడ్డి పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గుండాల్ గ్రామంలో నూతన గృహప్రవేశ కార్యక్రమంలో జడ్పీటీసీ పాల్గొన్నారు. కార్యక్రమంలో దోమ సర్పంచుల సంఘం అధ్యక్షుడు కె.రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి,స్థానిక సర్పంచులు రాములు, సుజాత వెంకట్ రెడ్డి, నాయకులు జగత్ రెడ్డి,లింగాన్న, బసన్న, వెంకటయ్య కృష్ణా రెడ్డీ, రాఘవేందర్ రెడ్డి, మచ్చేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దోమ



దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామానికి చెందిన మోత్కుర్ బురాన్ భార్య గత కొన్ని రోజుల కిందట రోడ్డు ప్రమాదంలో గాయపడింది. ఈ విషయం తెలుసుకున్న రకంచర్ల సర్పంచ్ పెంటన్నా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పెద్దలు అంతిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దోమ



మండలంలోని భూచన్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రసాద్ కుమార్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మర్పల్లి



మండలంలోని మక్తగూడ గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొంగళ్ల హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు.

నవతెలంగాణ-కొత్తూరు



కొత్తూరు మున్సిపాలిటీలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.

నవతెలంగాణ-కొత్తూరు

కసిరెడ్డి గెలుపు కోసం సైనికుల్లా పనిచేద్దాం





- కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆమనగల్

కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేద్దామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కడ్తాల్ మండలంలోని పల్లె చెల్క తాండాలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని గురువారం స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ రుణం తీర్చుకోవాలని సూచించారు. అందుకోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా కష్టపడి కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అద్దాల రాములు, యూత్ కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు రాపోతు అనిల్ గౌడ్, నాయకులు శ్రీను నాయక్, సీతారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే గ్యారంటీ పథకాలు అమలు

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు సబావత్ బిచ్యా నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌చార్జి కర్ణాటక ఎమ్మెల్యే గవియప్ప హాజరై మాట్లాడారు.

కసిరెడ్డికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా మండలాల్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ప్రచారం కోసం గ్రామానికి విచ్చేసిన కసిరెడ్డికి విజయ తిలకం దిద్దుతూ మంగళహారతులతో ఘనస్వాగతం పలుకుతున్నారు.

సంక్షేమ పథకాలతో గెలుపు ఖాయం

- కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్

నవతెలంగాణ-తలకొండపల్లి



మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు యాదవ్ బుధవారం నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రచారంలో నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తుందని తెలిపారు. ప్రజలందరూ అభివృద్ధికి మరోసారి పట్టం కట్టాలని సూచించారు. జైపాల్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, నాయకులు యాదయ్య విజయ్, శ్రీరామ్, బుచ్చయ్య, రమేష్, సుధాకర్, విజయ్, అంజి, బుచ్చయ్య పాపయ్య, సంపత్, లింగం, శ్రీశైలం, సాయి, సుల్తాన్, వెంకటయ్య, తిరుపతి, బీఆర్ఎస్ శ్రేణులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఊపిరి ఉన్నంతవరకు ప్రజల కొరకు పని చేస్తా

- పోరాటాల రామన్న

నవతెలంగాణ-దోమ



నేను ప్రజల మనిషిని నా గొంతులో ఊపిరి ఉన్నంతవరకు ప్రజల కోసం పని చేస్తానని పోరాటాల రామన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నా స్థానం జనంలో ఉందనీ, నా స్థానం గురించి మాట్లాడే అర్హత ఎవరికీ లేదన్నారు. నేను ఉద్యమాల నుంచి రాజకీయాలకు వచ్చాననీ, ఒకే నాయకుడిని నమ్ముకుని పనిచేశానని, మా అందరి గురువు రాష్ట్రంలో డా"చెరుకు సుధాకర్ అని, ఆయన జనశక్తిలో ఉన్నప్పుడు నేను కార్మిక సంఘంలో పనిచేశనని, డా"చెరుకు సుధాకర్‌ని కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ వాళ్ల చేతిలో పెడితే పటేల్ పట్వారి వ్యవస్థ నాడు ఎలా ఉండెనో ఆ విధంగా వస్తది అని అలోచించి బీఆర్ఎస్‌లో ఈ ప్రాంత ఉద్యమ నాయకులందరినీ కలుపుకొని చేరడం జరిగిందన్నారు. అక్కడక్కడా కొందరు నాయకులూ నా గురించి తప్పుగా మాట్లాడడం మంచిది కాదని నేను బీఆర్ఎస్ పార్టీలో అందరిని కలుపుకొని ముందుకు వెళ్తామని మా రాజకీయ బాట ఏంటో అని తెలంగాణ ఉద్యమ కారుడు పోరాటాల రామన్న తెలిపారు.

నిరుద్యోగ నిర్మూలననే మాలక్ష్యం

- ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి చేస్తా
- ప్రచారంలో పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి

నవతెలంగాణ-కేశంపేట



షాద్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో విద్యావంతులకు ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగాన్ని నిర్మిలించడమే తమ లక్ష్యమని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ షాద్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి (పివిఆర్) అన్నారు. గురువారం కేశంపేట మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించే సంక్షేమ పథకాలతో పాటు తాను స్వయంగా 12 పథకాలను 5సంవత్సరాలకు వర్తించే విధంగా అమలు పరుస్తానని హామీ ఇచ్చారు. సింహం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే నియోజకవర్గం లోని నిరుద్యోగులుగా ఉన్న యువతీ యువకులందరికి ఆరు నెలలకు ఒక జాబ్ మేళా ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం 5వేల ఉద్యోగాలు కల్పిస్తానని పేర్కొన్నారు. అనంతరం కొమురక్క మాట్లాడుతూ షాద్‌నగర్ నియోజకవర్గన్ని అభివృద్ధి విష్ణువర్ధన్‌రెడ్డితో సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో పసుల నర్సింహా యాదవ్, విజయ్ బాస్కర్, కుమ్మరి మహేష్, నరేందర్‌రెడ్డి, సంగెం శ్రీను, ఐలయ్య, లింగయ్య, పర్వతాలు, సురేష్, విగ్నేష్, కుమార్ గుప్త, కొత్తింటి మల్లేష్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపును ఎవరు అడ్డుకోలేరు





- జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్

నవతెలంగాణ-ఆమనగల్

ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపును ఎవరు అడ్డుకోలేరని జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కడ్తాల్ మండలంలోని చరికొండ గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అండగా నిలవాలని ఓటర్లను వేడుకున్నారు. కల్వకుర్తి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్‌ను మరోసారి గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా పంపాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకు ముందు ఎన్నికల సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ప్రచారంలో భాగంగా మర్రిపల్లి గ్రామంలో పర్యటించిన జడ్పీటీసీ దశరథ్ నాయక్ సమక్షంలో వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్, రైతు సమన్వయ జిల్లా కమిటీ సభ్యులు బాచిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షులు జోగు వీరయ్య, పాల్గొన్నారు.

గంగిగోవులాంటి కాలే యాదయ్యను గెలిపిద్దాం

- రైతుల పక్షపాతి కేసీఆర్
- నియోజకవర్గ గుదిబండగా మారిన 111 జీఓ ఎత్తేశాం
- పనిచేసే ప్రభుత్వాన్ని ప్రోత్సహించండి

ఐటీ శాఖ మంత్రి కేటీఆర్





నవతెలంగాణ-మొయినాబాద్

గంగిగోవులాంటి వ్యక్తి కాలే యాదయ్య అని ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. గురువారం శాసన సభ్యుల ఎన్నికల ప్రచారంలో భాగంగా మొయినాబాద్ నియోజకవర్గ ప్రజలు భారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడుతూ రెండు పర్యాయాలు ప్రజల ఆశీర్వాదాలతో ఎన్నికై ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. షాబాద్, శంకర్‌పల్లిలో ఎన్నో అభివృద్ధి, ఉపాధి కార్యక్రమాలతో ముందుకెళ్లుతున్నట్టు వివరించారు. ఈ శాసనసభ ఎన్నికలలో చీమకు కూడా అపకారం చేయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కేసులను గోల్డ్ మోడల్‌గా చూపిస్తూ, అక్రమాలకు, అన్యాయాలకు కేంద్ర బిందమైన నాయకులు కావాలా.. గంగిగోవు లాంటి కాలె యాదయ్య నాయకుడు కావాలా ప్రజలే నిర్ణయించు కోవాలన్నారు. నియోజకవర్గంలో తొమ్మిదిన్నరేండ్ల కాలంలో ఎలాంటి గొడవలకు, అల్లర్లకు తావివ్వకుండా, కబ్జాలు, కేసులు లేకుండా 24 గంటలు ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా భావించిన వ్యక్తి, సీఎం కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడు కాలే యాదయ్యను అని తెలిపారు. మూడోసారి కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి అయితే తెలంగాణ రాష్ట్ర 18 ఏండ్లు నిండిన ఆడపడుచుల కోసం సౌభాగ్య లక్ష్మి పథకంతో నెలకు రూ.3వేలు పింఛన్ అందిస్తామన్నారు. మిగతా మేనిఫెస్టోతో సహా, అనేక అభివృద్ధి పథకాల ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. నియోజకవర్గం రాష్ట్రం క్షేమంగా అభివృద్ధిలో సాగాలంటే కారు గుర్తుకు ఓటేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలంటే దోచుకునే నాయకులకు కాకుండా తనకు అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని నెంబర్ వన్ స్థానంలో ఉంచుతానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి మహేందర్ రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి, నియోజకవర్గం ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి, స్వప్న అనంతరెడ్డి మహేందర్ రెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీపీ నక్షత్రం, జడ్పీటీసీ కాలే శ్రీకాంత్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్ రోహిత్‌రెడ్డి

- వేడుకల్లో పాల్గొన్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ విట్టల్‌నాయక్







నవతెలంగాణ-తాండూరు

తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి హైదరాబాద్‌లో గురువారం జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి బాబాయ్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పంజుగుల శ్రీశైల్‌రెడ్డి దంపతుల కూతురు నవ్య వివాహం గురువారం హైదారాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కుటుంబ సభ్యులు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ విట్టల్ నాయక్ వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. తాండూరు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు హాజరై, వధూవరులను ఆశీర్వదించారు.

కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు నమ్మొద్దు

- ఇర్వీన్ నూతన మండల ఏర్పాటుకు కృషి చేశా
- 30న కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి
- కల్వకుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



నవతెలంగాణ-మాడ్గుల

అధికార దాహంతో అమలు కానీ హామీలతో ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్‌ను ప్రజలను నమ్మవద్దని కల్వకుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ అన్నారు. మండలంలోని ఇర్వీన్, గిరికొత్తపల్లి, రామ దుగ్యాల గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు ఏమిరెడ్డి జైపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ శంకర్‌నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి గురువారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల కూడలలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ అమలు కాని హామీలతో ప్రజలను మభ్యపెడుతుందన్నారు. కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. రైతుబంధు, ధరణి తీసివేస్తామని 24 గంటలకు బదులు 3 గంటలే కరెంటు ఇస్తామని బహిరంగంగా చెప్పడంతో కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని విమర్శించారు. ఇర్వీన్ పరిసర ప్రజల దశాబ్దాల కళ ఇర్విన్ నూతల మండల ఏర్పాటుకు ముఖ్యమంత్రితో ఒప్పించి కృషి చేశానని వివరించారు. ప్రజలంతా బీఆర్ఎస్ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అదేవిధంగా ఈనెల 30న కల్వకుర్తి పట్టణ కేంద్రంలో నిర్వహించనున్న కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు మండలం నుంచి పదివేల మందికి తగ్గకుండా అధిక సంఖ్యలో పాల్గొన్ని, విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు రాజమోని పుష్పలత జంగయ్య యాదవ్, ఆదిమల్ల పద్మ శ్రీనివాస్, శ్రీనివాస్ ఎంపీటీసీ కొప్పుల తిరుపతమ్మ వెంకటయ్య గౌడ్, బండారు సరితా బ్రహ్మం, ఉప సర్పంచ్ సుజాత శ్రీనివాస్, నాయకులు పవన్ కుమార్ రెడ్డి, పబ్బు యాదయ్య, లాలయ్య గౌడ్, జార్జిరెడ్డి ,కొప్పుల శివరాజ్ గౌడ్, కడారి అల్లాజి, తుప్పలయ్య గౌడ్ ఇతర నాయకులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను ఆదరించాలి





- కాంగ్రెస్ కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి
- మాడ్గుల మండలంలోని పలు గ్రామాలు, తండాలలో విస్తృత ప్రచారం

నవతెలంగాణ-మాడ్గుల

దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలంతా ఆదరించాలని కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని ఆర్కపల్లి, జరుపుల తండా, మన్య తండా, బావోజీ తండా, పలుగుతండా, చిన్యతండా, కొత్త బ్రాహ్మణ పల్లి పాత బ్రాహ్మణపల్లి కాశి గూడెం గ్రామాల్లో పాఈర్ట మండల అధ్యక్షులు బట్టు కిషన్‌రెడ్డితో పాటు, స్థానిక ప్రజాప్రతినిధులుతో కలిసి హస్తం గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం సాగునీరు, ఉద్యోగాల భర్తీ, దళితులకు మూడెకరాలు, రేషన్ కార్డులు వంటి విస్మరించిన పలు హామీలను ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే చేపట్టబోయే 6 గ్యారంటీలను ప్రజలకు వివరించారు. రాబోయే రెండు వారాలు కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పటిష్టంగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నర్సంపల్లి గ్రామ సర్పంచ్ హనుమాన్ నాయక్ కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ గౌరవరం పద్మా రెడ్డి, జడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కొత్త పాండుగౌడ్, సర్పంచులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, ఏర్పుల జంగయ్య, పులికంటి లక్ష్మయ్య, జోజమ్మ, మండల కో-ఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, మాజీ ఎంపీపీ మర్రెడ్డి, నాయకులు సూదిని కొండల్‌రెడ్డి, సూదిని శ్రీనివాస్‌రెడ్డి, బొజ్జ నరేందర్‌రెడ్డి, అందుగుల రాజు, జగ్పాల్ రెడ్డి ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణపూర్‌లో వాహనాల తనిఖీ

- అక్రమంగా తరలిస్తున్న రూ. 8.40 లక్షలు సీజ్
- ఎస్ఐ అరవింద

నవతెలంగాణ-యాలాల

తెలంగాణలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ చేస్తున్నారు. తనిఖీల్లో భాగంగా గురువారం మండలంలోనీ లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో ఎస్ఐ అరవింద్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. తాండూర్ నుంచి కర్నూలు వెళుతున్న అశోక్ లేలాండ్ వాహనాన్ని తనిఖీ చేయగా రూ. 8.40 లక్షలు ఎలాంటి అనుమతి పత్రాలు లేవని గుర్తించి,ఆ డబ్బులను సీజ్ చేశారు. అనంతరం ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులకు సీజ్ చేసిన డబ్బులను అప్పగించారు.



బీఎస్పీలో పలువురి చేరిక



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

బీఎస్పీలో పలువురు చేరారు. ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో బీరం గూడ సాయినగర్ కాలానికి చెందిన అవినాష్ హంటర్ 46 యూత్ సభ్యులు, వివిధ బస్తీలకు చెందిన మహిళలు, యువకులు భారీ సంఖ్యలో బీఎస్పీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు బాలన్న, నర్సింగ్ ముదిరాజ్, అసెంబ్లీ అధ్యక్షులు బి. శ్రీశైలం, వినయ్, జనార్దన్, డేవిడ్, వంశీ, తులసిరామ్, ప్రవీణ్, కిషోర్, రమేష్, పాండు, సూరిబాబు, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

బాలాజీ సింగ్‌ను సన్మానించిన కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-ఆమనగల్

తెలంగాణ ఉద్యమ నాయకులు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఠాగూర్ బాలాజీ సింగ్ టీపీసీసీ అధికార ప్రతినిధిగా నియమింప బడ్డారు. ఈ సందర్భంగా గురువారం గాంధీ భవన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవితో కలిసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రం కేశవులు, వస్పుల జంగయ్య తదితరులు బాలాజీసింగ్‌ను పూలమా లలు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

'హబ్సిగూడ'లో బీఎల్ఆర్ ఇంటింటి పాదయాత్ర



నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్‌లో గురువారం బీఆర్ ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి స్ట్రీట్ నెంబర్ వన్, హరిజనవాడ, పీఅండ్‌టీ కాలనీ, చిన్న మౌలాలి, ఓయూలో క్యాంప్ నెంబర్స్ 3, 4, 5, కాకతీయ నగర్, స్ట్రీట్8, గాంధీ గిరిజన కాలనీ, ప్రాంతాల్లో మొదలైన ప్రాంతాల్లో ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, స్థానిక నాయకు లు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వ హించారు. ఈ పాదయాత్రలో ఇంటి ఇంటికి వెళ్లి ఓట్లు వేసి నన్ను గెలిపించాలని అభ్యర్థిం చారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోని ప్రజలకు వివరిస్తూ ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ పాద యాత్రలో హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు డా.చారీ, ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, సీని యర్ నేతలు కంచి మనోహర్, సి యచ్. లక్ష్మీ నారాయణ, కైలాసపతి గౌడ్, నేతలు నాని, చంద్ర శేఖర్, చైనీస్, శశి, విక్కీ, యాదగిరి, పవన్, సందీప్, వినోద్, అబ్బి, నిరూఫ్, హరీష్ ఉపాధ్యక్షులు కార్యదర్శులు ప్రధాన కార్యదర్శు లు సీనియర్ బీఆర్ఎస్ నాయకులు కార్య కర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రామంతపూర్ పెద్ద చెరువు నిర్వాసితులతో భేటీ

రామంతపూర్ డివిజన్ పెద్ద చెరువు ఎఫ్‌టిఎల్ నిర్వాసితులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని కలిశారు. ఈసందర్భంగా వారు తమ యొక్క నివాసిత ప్రాంతం ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వస్తుందని ఆందోళన చెందుతూ తమ నివాసాలను పరిరక్షించాలని ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డితో తమ గోడును వెళ్లబోసుకున్నారు. సానుకూలంగా స్పందించిన ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఎన్నికల తర్వాత వారికి నివాస ప్రాంతాన్ని పరిశీలించి కాపాడుతానని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంపై ప్రత్యేకంగా దృష్టి సారించి పరిష్కరించనున్నట్లు చెప్పారు.

మంచి పనులెన్నో చేశాం.. ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ శేరిలింగంపల్లి అభ్యర్థి ఆరెకపూడి గాంధీ



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

మంచి పనులెన్నో చేశాం.. మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి అని బీఆర్ఎస్ శేరి లింగంపల్లి అభ్యర్థి ఆరెకపూడి గాంధీ కోరారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ, ఆరంభ టౌన్‌షిప్ కాలనీలలో కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్, పార్టీ నాయకులతో కలిసి గురువారం ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో నియోజకవర్గం లో రూ.9 వేల కోట్లతో అభివృద్ధి చేశా మని అన్నారు. రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని తెలిపారు. తనను మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి కోరారు. గురువారం శ్రీరామ్ నగర్, ఇక్రిసాట్ కాలనీ, కె ఎస్ ఆర్ ఎంక్లేవ్ పలు కాలనీల్లో గాంధీ తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. నియోజక వర్గంలో రోడ్లు, ఫ్లైఓవర్స్, కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పించి నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రఘునాథ్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, రవీందర్ రావు, లక్ష్మినారాయణ గౌడ్, జనార్ధన్‌రెడ్డి, గురుచరణ్ దూబె, పులిపాటి నాగరాజు పాల్గొన్నారు.

బాచుపల్లి 'ఓక్రిడ్జ్' స్కూల్లో ఎస్‌డీజీ సమ్మిట్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో బాచుపల్లి స్కూల్‌లో మొట్టమొదటి సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ (ఎస్‌డీజీ) సమ్మిట్‌ను గురువారం నిర్వహించారు. ఈ సమ్మిట్‌ను విద్యా ర్థులు ఇషాంక, శశాంక్ ప్రారంభించారు. వీరిద్దరూ జూలైలో న్యూయార్క్‌లో జరిగిన ఎన్‌ఏఈ-యునిసెఫ్ సమ్మిట్ 2023కి హాజరయ్యారు. ఈ సం దర్భంగా ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లి ప్రిన్సిపాల్ బల్జీత్ ఒబెరాయ్ మాట్లాడుతూ బాచుపల్లిలో ఈ సమ్మిట్‌ను నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. మా నిబద్ధతకు, సానుకూల మార్పును సష్టించే యువకుల శక్తిపై మా నమ్మకానికి నిదర్శనమన్నారు. అర్థవం తమైన సంభాషణలో పాల్గొనడానికి, సహకారాన్ని పెంపొందిం చుకోవడానికి ఇది ఎంతగానో ఉప యోగపడనుందని తెలిపారు. 2015లో ఐక్యరాజ్యసమితి ఆమోదించి న ఎస్ డీ జీ అందరికీ స్థిరమైన, సమానమైన భవిష్యత్తును సష్టించే లక్ష్యంతో 17 లక్ష్యాలతో ఏర్పడిందన్నారు. విద్యార్థులు ఈ లక్ష్యాల గురించి తెలుసుకో వడానికి, నైపుణ్యం, జ్ఞానం పెంపొందించుకోవడానికి ఈ సమ్మిట్ వేదికను అందించిందని తెలిపారు. ఈ ఇషాంక్ మాట్లాడుతూ ఎన్‌ఏఈ - యునిసెఫ్ సమ్మిట్ తరువాత మా అభ్యాస అనుభవాలను పంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. యునిసెఫ్ అంబా సిడర్ శశాంక్ మా ట్లాడుతూ ఎన్‌ఏఈ - యునిసెఫ్ సమ్మిట్ తర్వాత మా అభ్యాసన అనుభవాలను వ్యాప్తి చేయాలని భావించిన ప్పుడు చిన్న సమావేశాన్ని నిర్వహించాల న్నది మా ప్రాథమిక ప్రణాళిక అన్నారు. దీనిని ఇప్పుడు ఎస్ డీ జీ సమ్మిట్ 2023 మొదటి ఎడిషన్ అని పిలుస్తామని తెలిపారు. నోర్డ్ ఆంగ్లియా ఎడ్యుకేషన్‌లో సోషల్ ఇంపాక్ట్, ఛారిటబుల్ గివింగ్ సీనియర్ ప్రోగ్రామ్ లీడ్ లెస్లీ విలియమ్స్ అబుదాబి నుంచి వర్చువల్‌గా మాట్లాడుతూ విద్య పట్ల తమ నిబద్ధతకు ఇది ఒక తార్కాణమన్నారు. ఈ సందర్భంగా ఓక్రిడ్జ్ బాచుపల్లి సీఏఎస్ కోఆర్డినేటర్ ఫియోనా మాట్లాడుతూ స్థిరమైన భవిష్యత్తును సాధించడంలో కీలక ఘట్టాన్ని సూచిస్తుం దన్నారు. ఈ సమ్మిట్‌కు అరవై మంది ప్రతినిధులు హాజరయ్యారు.


క్రీడాలోపాలతో పాటు పౌష్టికార లోపం ఎక్కువే

నవతెలంగాణ-బంజారా హిల్స్

ప్రస్తుత జీవనశైలిలో విద్యార్థుల్లో వివిధ రకాల ఆక్టివిటీస్‌తో పాటు పౌష్టికార లోపం ఎక్కువగా ఉందని ఇలాగే కొనసాగితే భవిష్యత్తు తరం ఆరోగ్యం ప్రమాదంలో పడే పరిస్థితులు ఎక్కువగా ఉన్నాయని అమీర్ పేట ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ జనరల్ ఫిజిషియన్ డా.నందిని తెలిపారు. ఈ మేరకు గురువారం అమీర్ పేట ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ వారు బోయినపల్లి కేం ద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు ఉచిత ఆ రోగ్య శిబిరాన్ని నిర్వహించారు. రెండు రోజుల పాటు సాగిన ఈ క్యాంపులో విద్యార్థులకు బరు వు, ఎత్తు పరీక్షించి వారికి సంబంధించిన ఇతర ఆరోగ్య సంబంధిత అంశాలైన గుండె పోటు, శరీ రంపై మచ్చలు, వివిధ అంశాలపై ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌కు చెందిన నేతృత్వంలోని వైద్య పరీ క్షలు నిర్వహించారు. విద్యార్థుల కంటికి సంబం ధించిన పరీక్షలను ఈ క్యాంపులో భా గంగా ఆప్టోమెట్రిస్ట్ మిస్ తస్నీమ్ నిర్వహిం చారు. జంక్ ఫుడ్ కాకుండా మంచి పౌష్టికాహా రం స్వీకరించాలని తద్వారా లభించే పలు లాభాలను వివరించారు. ఈ క్యాంపులో 300 మందికి పై గా విద్యార్థులకు వైద్య బృందం పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు చేశారు. శిబిరంలో డా.నందిని, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ముదిరాజుల భవిష్యత్త భద్రం

- తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీను



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ముదిరాజుల భవిష్యత్ భద్రంగా ఉంటుందని తెలంగాణ ముదిరాజ్ మహా సభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీను, సీనియర్ నాయకులు బట్టి రాములు అన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ కే ముదిరాజుల మద్దతు ఉంటుం దని అన్నారు. ఇబ్రహీంపట్నంలో మంచిరెడ్డిని అత్యధి క మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఇబ్రహీంపట్నంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో కాసాని జ్ఞానేశ్వర్ ఆధ ర్యంలో ముదిరాజ్‌లకు మంచి గుర్తింపు తెచ్చార న్నారు. వారంతా నేడు బీఆర్ఎస్‌లోనే ఉన్నారని చె ప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో రూ.6 కోట్ల బడ్జెట్ ఉంటే, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో రూ.1000 కోట్లకు తీసుకుపోయారన్నారు. ముదిరా జులను కాంగ్రెస్ వంచించిందని విమర్శించారు. తమ జీవన విధానం మార్చిందన్నారు. కానీ టికెట్ల ఇస్తామని మధును కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. బీఆర్ఎస్ లోనే ముదిరాజుల భవిష్యత్ భద్రంగా ఉం టుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మద్దతు ఇవ్వాల ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదయ్య, జిల్లా నాయకులు బుట్టి రాములు, చింతకింది చక్రపాణి, జెర్కొని రాజు, హనుమంతు, చక్రపాణి, వేణుగోపాల్, వీరేష్ పాల్గొన్నారు.

